
తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
17 మార్చి 2026
సంపుటి 03
సంచిక 159
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh
Epaper: www.tharangalu.in.com



## చదువుల పేరుతో చిగురుటాకుల బలి
### విద్యార్థులపై ర్యాంకుల ఒత్తిడి

- విద్యా వ్యవస్థ ఎటువైపు?
- పరీక్షల సమయంలో పెరుగుతున్న మానసిక ఆందోళనలు..
- పసి ప్రాణాలను బలిగొంటున్న పోటీ తత్వం
- కేవలం మార్కుల వేటలోనే యంత్రాలుగా మారుతున్న విద్యార్థులు..
- సృజనాత్మకతకు తావులేని వైనం
- ఆత్మహత్యల నివారణకు తీసుకోవాల్సిన అత్యవసర జాగ్రత్తలు

డెస్క్, మార్చి 16 (తరంగాలు ప్రతినిధి): నేటి ఆధునిక కాలంలో విద్యా వ్యవస్థ కేవలం మార్కులు మరియు ర్యాంకుల చుట్టూ తిరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. పరీక్షల సమయం దగ్గర పడుతుందంటే చాలు విద్యార్థుల్లో ఒక రకమైన అభద్రతా భావం మరియు భయం నెలకొంటున్నాయి. చదువు అనేది జ్ఞానాన్ని ఇచ్చేదిగా ఉండాలి కానీ, ప్రాణాలను తీసేదిగా మారకూడదు. విద్యా సంస్థల మధ్య నెలకొన్న వ్యాపార పోటీలో విద్యార్థులు కేవలం సంఖ్యలుగా మారిపోతున్నారు. వారి ఇష్టాయిష్టాలతో సంబంధం లేకుండా, సమాజంలో గుర్తింపు కోసం తల్లిదండ్రులు కూడా పిల్లలపై మితిమీరిన ఒత్తిడిని పెంచుతున్నారు. దీనివల్ల అనేకమంది చిన్నారులు తట్టుకోలేక ఆత్మహత్యల వంటి దారుణమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. చిగురుటాకుల్లాంటి ప్రాణాలు చదువుల పేరుతో బలి కావడం సమాజానికే తీరని అవమానం. పాఠశాలలు మరియు కళాశాలలు కేవలం ఫలితాల కోసమే ప్రాధాన్యత ఇస్తూ, విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని పూర్తిగా విస్మరిస్తున్నాయి. ఉదయం నుండి రాత్రి వరకు విశ్రాంతి లేని చదువులు, నిరంతర పరీక్షలు విద్యార్థులను యంత్రాలుగా మారుస్తున్నాయి. క్రీడలు,

మిగతా 2వ పేజిలో..



## తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక తెలంగాణ తల్లి

- గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా
- తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ
- బడ్జెట్ సమావేశాల తొలి రోజున ప్రత్యేక వేడుక

**హైదరాబాద్, మార్చి 16 (తరంగాలు ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో తెలంగాణ జాతి గౌరవం, నిరంతర స్ఫూర్తికి ప్రతీకగా భావించే "తెలంగాణ తల్లి" విగ్రహాన్ని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమక్షంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. రాష్ట్ర అస్తిత్వం, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ విగ్రహం ఏర్పాటు రాష్ట్ర ప్రజల్లో ప్రత్యేక భావోద్వేగాన్ని కలిగించింది. శాసనసభ బడ్జెట్ సమావేశాల ప్రారంభ దినాన జరిగిన ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్

మిగతా 2వ పేజిలో..

## పొట్టి శ్రీరాములు విగ్రహం తెలుగుజాతి గర్వకారణంగా నిలుస్తుంది

- తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీకగా మహోత్సవం
- ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేతుల మీదుగా ఆవిష్కరణ
- త్యాగస్ఫూర్తిని భావితరాలకు చాటే స్మారకం



**అమరావతి, 16 మార్చి (తరంగాలు ప్రతినిధి):** అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు భారీ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే ఈ విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అమరావతి రాజధాని ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఈ త్యాగశిల్పం

మిగతా 2వ పేజిలో..

## ఉపాధి హామీ చట్టాన్ని పూర్వ వైభవానికి తీసుకువచ్చే వరకు పోరాటం ఆగదు



- ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో వైఎస్ షర్మిల భరోసా
- శ్రీకాకుళంలో సాగుతున్న ఉపాధి హామీ యాత్ర
- గ్రామ రచ్చబండలో కూలీల ఆవేదన
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పెరగనున్న వేతనాలు

**శ్రీకాకుళం, మార్చి 16 (తరంగాలు ప్రతినిధి):** ఉపాధి హామీ చట్టాన్ని పూర్వ వైభవానికి తీసుకువచ్చే వరకు పోరాటం ఆపబోమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పరిరక్షణే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేపట్టిన యాత్ర నేడు శ్రీకాకుళం జిల్లాలో ఉత్సాహంగా కొనసాగింది . ఈ యాత్రలో

మిగతా 2వ పేజిలో..

## నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు



- ప్రముఖ కవికి లభించిన జాతీయ గుర్తింపు
- అభినందనలు తెలిపిన కేసీఆర్
- 'అనిమేష' కవితా సంపుటికి అవార్డు

**హైదరాబాద్, 16 మార్చి (తరంగాలు ప్రతినిధి):** కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది ప్రదానం చేసే అత్యున్నత సాహిత్య పురస్కారం కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు -- 2025 ప్రముఖ తెలంగాణ కవి, రచయిత నందిని సిధారెడ్డికి దక్కడం పట్ల తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నందిని సిధారెడ్డికి ఆయన అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలిపారు. కరోనా మహమ్మారి సమయంలో ప్రపంచం ఎదుర్కొన్న సంక్షోభాన్ని, ముఖ్యంగా మానవ సంబంధాల్లో ఏర్పడిన విచ్ఛిన్నతను కవిత్వం ద్వారా హృద్యంగా ప్రతిబింబించిన దీర్ఘ కవితా సంపుటి "అనిమేష"కు ఈ ప్రతిష్టాత్మక అవార్డు రావడం గర్వకారణమని కేసీఆర్ పేర్కొన్నారు. ఈ కవితా సంపుటి సమకాలీన సమాజాన్ని ఆలోచింపజేసేలా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

తెలంగాణ మట్టివాసన తెలిసిన కవిగా నందిని సిధారెడ్డి తన రచనల ద్వారా తెలంగాణ జీవన విధానాన్ని అక్షరబద్ధం చేశారని కేసీఆర్ అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ప్రజల భావోద్వేగాలను తన కవిత్వంలో ప్రతిబింబింపజేసి తెలుగు సాహిత్యంలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. మెదక్ జిల్లా కేంద్రంగా మంజీరా రచయితల సంఘాన్ని ఏర్పాటు చేసి సాహిత్య రంగంలో ఆయన విశేష సేవలు అందించారని కేసీఆర్ గుర్తుచేశారు. సామాజిక సమానత్వం,

మిగతా 2వ పేజిలో..



## అభివృద్ధి దిశగా ప్రజా ప్రభుత్వం

- ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం
- సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలు
- 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్యం
- సంక్షేమం, అభివృద్ధి, పాలనా సంస్కరణలపై ప్రభుత్వ రోడ్ మ్యాప్ ఆవిష్కరణ

**హైదరాబాద్, 16 మార్చి (తరంగాలు ప్రతినిధి):** తెలంగాణ సమగ్ర, సమ్మిళిత, సంపూర్ణ అభివృద్ధి స్వప్నాన్ని సాకారం చేసుకునే దిశగా రాష్ట్రం ఐకమత్యంతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతోందని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సాధించిన విజయాలు, భవిష్యత్తు లక్ష్యాలను సవివరంగా సభ ముందు వివరించారు. ఆవిష్కరణల్లో అగ్రగామిగా, బలహీన వర్గాలకు భరోసాగా, ప్రపంచానికి ఆదర్శంగా తెలంగాణను తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన రాష్ట్రంగా తెలంగాణను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో తెలంగాణ రైజింగ్--2047 విజన్‌తో ప్రభుత్వం ముందుకు సాగుతోందని గవర్నర్ తెలిపారు. 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో వివిధ రంగాల్లో సంస్కరణలు చేపట్టినట్లు చెప్పారు. నీటి పారుదల వ్యవస్థలను మెరుగుపరచడం,

మిగతా 2వ పేజిలో..



## నీటి హక్కుల విషయంలో తెలంగాణకు అన్యాయం

- కృష్ణా, గోదావరి జలాలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించిన బీఆర్ఎస్
- రాష్ట్రాన్ని చంద్రబాబుకు తాకట్టు పెట్టారని ఆరోపణ
- అసెంబ్లీ మీడియా హాల్‌లో కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు

**హైదరాబాద్, 16 మార్చి (తరంగాలు ప్రతినిధి):** కృష్ణా, గోదావరి నదీ జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. అసెంబ్లీ మీడియా హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న వైఖరి వల్ల రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని ఆంధ్రప్రదేశ్‌కు తాకట్టు పెట్టినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. సమైక్య రాష్ట్ర

మిగతా 2వ పేజిలో..

# తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక తెలంగాణ తల్లి

➢ మొదటి పేజీ తరువాయి



గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ తల్లి విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు గవర్నర్, ముఖ్యమంత్రి కలిసి అసెంబ్లీ ప్రాంగణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం పునరుద్ధరించిన శాసనమండలి భవనం ఎదుట ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ తల్లి విగ్రహం రాష్ట్ర చరిత్ర, సంస్కృతి, ప్రజల స్వాభిమానానికి ప్రతీకగా నిలుస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఉద్యమం ద్వారా సాధించిన రాష్ట్ర అస్తిత్వాన్ని గుర్తుచేస్తూ, భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలిచే చిహ్నంగా ఈ విగ్రహం నిలుస్తుందని పేర్కొన్నారు.

# పొట్టి శ్రీరాములు విగ్రహం తెలుగుజాతి గర్వకారణంగా నిలుస్తుంది



తెలుగుజాతి చరిత్రను గుర్తుచేసే స్మారకంగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు సంకల్ప బలం గురించి ప్రస్తావించారు. మహాత్మా గాంధీ ఒక సందర్భంలో శ్రీరాములు లాంటి పదకొండు మంది ఉంటే ఒకే ఏడాదిలో దేశానికి స్వాతంత్ర్యం తీసుకురాగలనని అన్నారని పేర్కొన్నారు. ఆ మాటలు ఆయన సంకల్పశక్తి ఎంత గొప్పదో తెలియజేస్తాయని పవన్ కల్యాణ్ అన్నారు. పొట్టి శ్రీరాములు వంటి మహనీయుల త్యాగాల వల్లే మనకు స్వేచ్ఛ మరియు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం లభించిందని ఆయన తెలిపారు. అలాంటి మహానుభావుల త్యాగాన్ని గుర్తుచేసుకోవడం ప్రతి తరానికి అవసరమని పేర్కొన్నారు. రాజధాని ప్రాంతంలో ఈ విధంగా గొప్ప విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా చరిత్రను భావితరాలకు అందించినట్లవుతుందని అభిప్రాయపడ్డారు.తాను పొట్టి శ్రీరాములు ను ప్రత్యక్షంగా కలిసే అవకాశం పొందలేకపోయినా, వారి కుటుంబ సభ్యులను చూడటం ద్వారా ఆయన త్యాగాలను గుర్తు చేసుకునే అవకాశం లభించిందని పవన్ కల్యాణ్ తెలిపారు. ఆ మహనీయుడి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తుందని ఆయన పేర్కొన్నారు. అమరావతి నడిబొడ్డున పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణలో కీలక పాత్ర పోషించిన మంత్రి నారా లోకేశ్‌కు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ విగ్రహం తెలుగుజాతి గర్వకారణంగా నిలుస్తుందని ఆయన అన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని పూర్వ వైభవానికి తీసుకువచ్చే వరకు పోరాటం ఆగదు


➢ మొదటి పేజీ తరువాయి



భాగంగా ఆముదాలవలస నియోజకవర్గంలోని కొర్లకోట గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమానికి గ్రామస్థులు మరియు ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఉపాధి హామీ పథకం ఎదుర్కొంటున్న సవాళ్లు మరియు క్షేత్రస్థాయిలో కూలీలు పడుతున్న ఇబ్బందులను ఆమె స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ హయాంలో తీసుకువచ్చిన ఈ చట్టాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రచ్చబండ వేదికగా గ్రామస్థులు తమ గోడును వెళ్లబోసుకుంటూ గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రయోజనం చేకూరిందని గుర్తు చేసుకున్నారు. ఉపాధి హామీ పథకం ప్రారంభమైన కొత్తలో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన వేగంగా జరిగిందని, నిరుపేదల జీవితాల్లో అది వెలుగులు నింపిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ఈ పథకానికి నిధులు తగ్గించడమే కాకుండా, రకరకాల ఆంక్షలతో పథకాన్ని నిర్వీర్యం చేస్తోందని గ్రామస్థులు ఈ సందర్భంగా షర్మిల దృష్టికి తీసుకువచ్చారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే కరువు కాలంలో ఆసరాగా నిలిచే ఈ పనికి గ్రహణం పట్టిందని షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రస్తుత నిబంధనల వల్ల మరియు నిధుల కోత వల్ల ఉపాధి కూలీలకు సరైన సమయంలో వేతనాలు అందడం లేదని, దీనివల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోందని ఆమె విమర్శించారు. వీబీ గ్రామ్ చట్టం వంటి నూతన విధానాల ద్వారా జరిగే నష్టాన్ని ఆమె ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల పక్షాన నిలుస్తుందని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలో పునరుద్ధరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. కేవలం పథకాన్ని కొనసాగించడమే కాకుండా, పని దినాల సంఖ్యను ప్రస్తుతం ఉన్న వంద రోజుల నుంచి 150 రోజులకు పెంచుతామని రచ్చబండ వేదికగా ప్రకటించారు. అలాగే పెరిగిన ధరలకు అనుగుణంగా రోజువారీ వేతనాన్ని 400 రూపాయలకు పెంచుతామని ఆమె కీలక వాగ్దానం చేశారు. కూలీలకు కనీస సౌకర్యాలు కల్పిస్తూ వారి హక్కులను కాపాడటమే కాంగ్రెస్ ధ్యేయమని ఆమె ఈ సందర్భంగా ఉద్ఘాటించారు.

ఈ యాత్ర ద్వారా ఉపాధి హామీ పథకం ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని షర్మిల పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లాలోని వివిధ గ్రామాల్లో పర్యటిస్తూ కూలీల సమస్యలను క్రోడీకరించి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో మహిళా కూలీలు పాల్గొని సంఘీభావం తెలిపారు. పేదల కోసం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఈ హామీలపై గ్రామీణ ప్రాంతాల్లో సానుకూల స్పందన కనిపిస్తోంది.

# చదువుల పేరుతో చిగురుటాకుల బలి




➢ మొదటి పేజీ తరువాయి

కళలు మరియు ఇతర సృజనాత్మక పనులకు సమయం లేకపోవడం వల్ల వారిలో ఒత్తిడిని తగ్గించుకునే మార్గం లేకుండా పోతోంది. మార్కులు తక్కువ వస్తే తమ జీవితం ముగిసిపోయిందనే తప్పుడు ఆలోచన పిల్లల్లో నాటుకుపోతోంది. విద్యా వ్యవస్థలో ఉన్న ఈ లోపాల వల్ల ప్రతి ఏటా పరీక్షల ఫలితాల సమయంలో విషాదకర వార్తలు వినాల్సి వస్తోంది. కేవలం పుస్తకాల్లో ఉన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవడం మాత్రమే విద్య కాదు, జీవితాన్ని ఎలా ఎదుర్కోవాలో నేర్పడమే నిజమైన చదువు.


తల్లిదండ్రుల మితిమీరిన ఆశలు కూడా పిల్లలపై భారాన్ని పెంచుతున్నాయి. పక్క ఇంటి పిల్లలతో లేదా స్నేహితులతో పోల్చి చూడటం వల్ల విద్యార్థుల్లో ఆత్మన్యూనతా భావం పెరుగుతోంది. ప్రతి బిడ్డకూ ఒక ప్రత్యేకమైన నైపుణ్యం ఉంటుందని గుర్తించడంలో పెద్దలు విఫలమవుతున్నారు. మార్కులు తక్కువ వచ్చినప్పుడు మందలించడం లేదా కించపరచడం వల్ల పిల్లలు మానసిక కుంగుబాటుకు లోనవుతున్నారు. విద్యా సంస్థలు కూడా ర్యాంకులను తమ ప్రచార అస్త్రాలుగా వాడుకుంటూ, తక్కువ మార్కులు వచ్చే విద్యార్థులను నిర్లక్ష్యం చేస్తున్నాయి. ఈ వివక్ష పిల్లల మనసుపై లోతైన గాయాలు చేస్తోంది. ఫలితంగా వారు ఒంటరితనానికి గురై తప్పుడు మార్గాల వైపు మళ్లుతున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలతో స్నేహపూర్వక సంబంధాన్ని కలిగి ఉండటం అత్యవసరం.

పరీక్షల సమయంలో విద్యార్థుల్లో కలిగే ఆందోళనలను గుర్తించి వాటిని నివారించడానికి విద్యా సంస్థలు ప్రత్యేక చొరవ చూపాలి. ప్రతి పాఠశాలలో మరియు కళాశాలలో మానసిక విశ్లేషకులను నియమించి, విద్యార్థులకు ఎప్పటికప్పుడు ధైర్యాన్ని నూరిపోయాలి. పరీక్షలు అంటే జీవితం కాదు, అది కేవలం ఒక చిన్న మెట్టు మాత్రమేనని వారికి అర్థమయ్యేలా చెప్పాలి. ఒత్తిడిని జయించే పద్ధతులు, యోగా మరియు ధ్యానం వంటివి పాఠ్యాంశాల్లో భాగంగా చేయాలి. విద్యా బోధన పద్ధతుల్లో కూడా మార్పు రావాలి, బట్టీ పట్టే విధానం కంటే విషయాన్ని అవగాహన చేసుకునేలా ప్రోత్సహించాలి. అప్పుడే విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది మరియు వారు ఎటువంటి సవాలునైనా ధైర్యంగా ఎదుర్కోగలరు. ప్రభుత్వాలు కూడా ఈ విషయంలో కఠినమైన నిబంధనలు అమలు చేయాలి. ఆత్మహత్యల నివారణకు సామాజిక చైతన్యం చాలా అవసరం. విద్యార్థులు ఎవరైనా విచారంగా ఉన్నా లేదా ప్రవర్తనలో మార్పులు కనిపించినా వెంటనే గమనించాలి. వారికి అవసరమైన మానసిక మద్దతును అందించాలి. విద్యా



సంస్థల మధ్య ఉన్న అనారోగ్యకరమైన పోటీని అరికట్టడానికి ర్యాంకుల ప్రకటనలపై ఆంక్షలు విధించాలి. కేవలం గ్రేడ్ల ద్వారా ఫలితాలను వెల్లడించడం వల్ల కొంతవరకు ఒత్తిడిని తగ్గించవచ్చు. సమాజంలో కూడా చదువుకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వకుండా, మనిషి యొక్క విలువలకు మరియు నైతికతకు గౌరవం ఇవ్వాలి. విద్యార్థులు తమ బాధలను పంచుకోవడానికి ప్రత్యేకమైన సహాయక కేంద్రాలను ఏర్పాటు చేయాలి. దీనివల్ల ఆపదలో ఉన్నవారిని సకాలంలో కాపాడుకునే అవకాశం ఉంటుంది.

మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా వ్యవస్థలో సమూల మార్పులు రావాల్సిన ఆవశ్యకత ఉంది. కేవలం ఉద్యోగాల కోసమే చదువు అనే ధోరణి మారాలి. స్వయం ఉపాధి మరియు సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించేలా విద్యా విధానం ఉండాలి. విద్యార్థుల శారీరక మరియు మానసిక దృఢత్వానికి సమాన ప్రాధాన్యత ఇవ్వాలి. పరీక్షల విధానంలో కూడా మార్పులు చేసి, నిరంతర సమగ్ర మూల్యాంకనం ద్వారా వారి సామర్థ్యాన్ని అంచనా వేయాలి. ఒకే ఒక్క పరీక్ష ద్వారా విద్యార్థి భవిష్యత్తును నిర్ణయించడం సరైన పద్ధతి కాదు. విద్యా వ్యవస్థ అనేది విద్యార్థులను శక్తివంతులుగా చేయాలి తప్ప, వారిని బలహీనపరచకూడదు. ఈ దిశగా మేధావులు మరియు పాలకులు కలిసి పనిచేయాలి. అప్పుడే మనం ఒక బలమైన మరియు మేధోపరమైన తరానికి పునాది వేయగలం. పిల్లలు తమ ఆసక్తులను స్వేచ్ఛగా అనుసరించేలా ప్రోత్సహించాలి. ఒకరు గణితంలో ప్రతిభ చూపితే, మరొకరు సంగీతంలో లేదా క్రీడల్లో రాణించవచ్చు. అన్ని రంగాల్లోనూ ఉన్నత శిఖరాలను అధిరోహించే అవకాశాలు నేడు పుష్కలంగా ఉన్నాయి. కేవలం వైద్యం లేదా సాంకేతిక విద్య మాత్రమే గొప్పవి అనే భావన నుండి తల్లిదండ్రులు బయటకు రావాలి. పిల్లల సంతోషమే అందరి లక్ష్యం కావాలి. వారు మానసిక ఒత్తిడి లేని వాతావరణంలో చదువుకున్నప్పుడే అద్భుతాలు సృష్టించగలరు. ప్రతి బిడ్డలో ఒక విజేత ఉంటాడు, ఆ విజేతను బయటకు తీయడమే ఉపాధ్యాయుల మరియు తల్లిదండ్రుల బాధ్యత. వారి కలలకు రెక్కలు తొడగాలి తప్ప, వారి రెక్కలను విరిచేయకూడదు. ముగింపుగా, విద్యార్థుల ఆత్మహత్యలు అనేవి కేవలం వ్యక్తిగత విషాదాలు కావు, అవి విద్యా వ్యవస్థ యొక్క వైఫల్యాలు. ఈ మారణకాండను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను గుర్తించాలి. మార్కుల కంటే మనిషి ప్రాణం విలువైనదని చాటిచెప్పాలి. చిగురుటాకుల లాంటి విద్యార్థుల భవిష్యత్తును కాపాడుకోవడం మనందరి కర్తవ్యం. 'డిజైనర్ టెక్ గురు' ఎల్లప్పుడూ విద్యార్థుల సంక్షేమం కోరుకుంటుంది. పరీక్షలు రాస్తున్న ప్రతి విద్యార్థికి ధైర్యం చెప్పండి, వారికి అండగా నిలవండి. ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయండి, విజయం మీ సొంతమవుతుంది. పసి ప్రాణాల బలి లేని విద్యా వ్యవస్థ కోసం అందరం కలిసి పోరాడుదాం. ఆరోగ్యవంతమైన మరియు ఆనందకరమైన చదువులే మన దేశానికి శ్రీరామరక్ష.



# నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు

ప్రజా సమస్యలపై స్పందిస్తూ తన కలాన్ని సమాజానికి అంకితం చేసిన రచయితగా ఆయన నిలిచారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కూడా నందిని సిధారెడ్డి తన సాహిత్యం, పాటల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేశారని కేసీఆర్ తెలిపారు. ఉద్యమ కవిగా ప్రజల్లో చైతన్యం రగిలించి తెలంగాణ ప్రజల అభిమానాన్ని పొందారని పేర్కొన్నారు. ఈ అవార్డు తెలంగాణ సాహిత్యానికి దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు కేసీఆర్ అన్నారు.

# నీటి హక్కుల విషయంలో తెలంగాణకు అన్యాయం



కాలంలో నీటి విషయంలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేసిందని హరీష్ రావు పేర్కొన్నారు. గత తొమ్మిదేళ్ల పాలనలో కేసీఆర్ నాయకత్వంలో కృష్ణా, గోదావరి జలాలపై తెలంగాణ హక్కులను బలంగా నిలబెట్టామని చెప్పారు. కృష్ణా నదిలో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దేందుకు కృష్ణా ట్రిబ్యునల్ ఏర్పాటు చేసి నీటి పునఃపంపిణీ జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. గోదావరి నదిపై బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం తెలంగాణకు ఉన్న హక్కులను కాపాడేందుకు గత ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని ఆయన అన్నారు. గోదావరిలో మొత్తం 1400 టీఎంసీల నీటిలో 968 టీఎంసీలు తెలంగాణకు, 518 టీఎంసీలు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించబడ్డాయని వివరించారు. ఈ హక్కులను స్థిరపరచడానికి అనేక ప్రాజెక్టులను నిర్మించి 400 టీఎంసీల ప్రాజెక్టులకు అనుమతులు సాధించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్‌లోని టీడీపీ ప్రభుత్వం కలిసి తెలంగాణకు అన్యాయం చేస్తున్నాయని హరీష్ రావు ఆరోపించారు. కృష్ణా నదిలో నీటి వినియోగంపై వివాదాలు కొనసాగుతుండగా ఇప్పుడు గోదావరి జలాలపై కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తగిన విధంగా స్పందించకపోవడం ఆందోళన కలిగిస్తోందని చెప్పారు. జనవరి 30న ఢిల్లీలో రెండు రాష్ట్రాల ఇరిగేషన్ ఉన్నతాధికారుల సమావేశం జరిగినట్లు ఆయన తెలిపారు. ఆ సమావేశానికి సంబంధించిన మినిట్స్ ఫిబ్రవరి 12నే రాష్ట్రానికి వచ్చినప్పటికీ నెలరోజులు గడిచినా తెలంగాణ ప్రభుత్వంవైపు నుంచి ఎలాంటి స్పందన రాలేదని విమర్శించారు. రాష్ట్ర నీటి హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, లేఖల డ్రామాలు మానుకుని తెలంగాణ ప్రయోజనాలను రక్షించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

## అభివృద్ధి దిశగా ప్రజా ప్రభుత్వం

వ్యవసాయ ఉత్పాదకత పెంచేందుకు పెట్టుబడి సాయం అందించడం, రైతు సంక్షేమ పథకాలు అమలు చేయడం ద్వారా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నట్లు వెల్లడించారు.పట్టణాభివృద్ధిలో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను పునర్వ్యవస్థీకరించి హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్లుగా విభజించినట్లు తెలిపారు. వేగంగా పెరుగుతున్న నగర అవసరాలను దృష్టిలో ఉంచుకుని మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని పునర్వ్యవస్థీకరించామని చెప్పారు. మూసీ నది తీర అభివృద్ధి ప్రాజెక్టుతో పాటు సరస్సులు, చెరువులను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఆక్రమణలకు గురైన భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నామని గవర్నర్ వెల్లడించారు. పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ కీలక గమ్యస్థానంగా మారిందని గవర్నర్ పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్, బయో ఏషియా సమ్మిట్ వంటి కార్యక్రమాల ద్వారా భారీ పెట్టుబడులను సాధించామని తెలిపారు. మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా రేడియల్ రోడ్లు, గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేలు, బుల్లెట్ రైలు ప్రాజెక్టులపై ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందన్నారు. అలాగే 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆత్మగౌరవంతో జీవించాలన్న లక్ష్యంతో పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని గవర్నర్ వివరించారు. కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం, పేదలకు సన్నబియ్యం అందించడం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం వంటి కార్యక్రమాలను ప్రస్తావించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీపై ఎల్పీజీ సిలిండర్లు, గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ సరఫరా వంటి పథకాలు అమలులో ఉన్నాయని చెప్పారు. విద్య, వైద్య రంగాల్లో సంస్కరణలు చేపట్టి కొత్త మెడికల్ కాలేజీలు, ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి లక్ష్యాన్ని సాధించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని గవర్నర్ స్పష్టం చేశారు.

## సమస్యలపై రాజీలేని పోరాటం చేయడమే బీజేపీ లక్ష్యం

మీడియా వేదికగా పార్టీ వాణి బలంగా వినిపించాలి

బీజేపీ అధికార ప్రతినిధులకు రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామ్‌చందర్ రావు దిశానిర్దేశం



**హైదరాబాద్, 16 మార్చి (తరంగాలు ప్రతినిధి):** ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ మీడియా వేదికగా పార్టీ వాణిని మరింత బలంగా వినిపించాలని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామ్‌చందర్ రావు అన్నారు.సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నూతనంగా నియమితులైన పార్టీ అధికార ప్రతినిధులు, మీడియా ప్యానెలిస్టులతో కీలక సమావేశం నిర్వహించారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామ్‌చందర్ రావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించి నూతనంగా నియమితులైన పార్టీ అధికార ప్రతినిధులు, మీడియా ప్యానెలిస్టులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేయడం బీజేపీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలు, విధానాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లే బాధ్యత అధికార ప్రతినిధులపై ఉందని తెలిపారు. మీడియా వేదికగా ప్రజలకు నిజాలను తెలియజేయాలని సూచించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వ విధానాలపై పార్టీ అభిప్రాయాన్ని స్పష్టంగా ప్రజలకు తెలియజేయాలని నాయకులకు సూచించారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను ఎత్తిచూపుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నించే విధంగా వ్యవహరించాలని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేసే అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. ప్రజా సమస్యలపై పార్టీ తరఫున చేపట్టాల్సిన కార్యక్రమాలు, వ్యూహాలపై నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, గౌతమ్ రావు, ఎన్.వి. సుభాష్‌తో పాటు ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు. పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర అధ్యక్షుడు రామ్‌చందర్ రావు పిలుపునిచ్చారు.

THARANGALU DAILY NEWS
మంగళవారం, 17 మార్చి, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# ఆయిల్ పామ్ పంట సాగు వైపు రైతులు దృష్టి సారించాలి





- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో** : ఖమ్మం : ఆయిల్ పామ్ పంట సాగు వైపు రైతులు దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆదివారం రఘునాథపాలెం రైతు వేదిక వద్ద లబ్ధిదారులకు వ్యవసాయ పనిముట్లు, వ్యవసాయ సాగు యంత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు పాలన పరిధిలో పట్టు సాధించాలని, వ్యవసాయం, పారిశుద్ధ్యం, కరెంట్ వంటి అన్ని రంగాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి దృష్టి సారించాలని సూచించారు. ప్రజలను చైతన్యవంతం చేస్తూ ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రైతులకు అవగాహన కల్పిస్తూ ప్రత్యామ్నాయ పంట ఆయిల్ పామ్ సాగు చేయాలని అన్నారు. ఈ నెల 22న సిద్దిపేట జిల్లాలో నర్మెట్టలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభించడం జరుగుతుందని, రాబోయే నెలాఖరు నాటికి కొణిజర్ల మండలంలో గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ రైతులకు అందుబాటులోకి వస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ తోటలో అంతర్ పంటగా వరి కూడా సాగు చేసుకోవచ్చని మంత్రి అన్నారు. రాబోయే బడ్జెట్ నుంచి వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రైతు తనకు నచ్చిన పనిముట్టు నచ్చిన కంపెనీ నుంచి కొనుగోలు చేస్తే సబ్సిడీ నేరుగా రైతుల ఖాతాలో జమ చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. రఘునాథపాలెం మండలంలోని చెరువులను నింపుతామని, భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయని అన్నారు. కృష్ణ, గోదావరి జలాలు మండలానికి వస్తున్నందున రైతులు పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని అన్నారు. రఘునాథపాలెం మండలం ఏర్పాటు, స్వామి నారాయణ పాఠశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్, ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటులో తాను కీలక పాత్ర పోషించానని అన్నారు. వెలుగుమట్ల భూదాన్ భూములలో ఇంకా ఎవరైనా బాధితులు ఉన్నా, వైద్య కళాశాల, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, ఇతర ప్రభుత్వ పనులలో ఇండ్లు కోల్పోయిన నిరుపేదలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి అందిస్తామని అన్నారు. అభివృద్ధి పనులలో భాగంగా నిరుపేదలు ఇండ్లు కోల్పోతే వెంటనే ప్రత్యామ్నాయ ఇంటి స్థలం అందించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని లేని పక్షంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని మంత్రి అన్నారు. 2019 నుంచి ఖమ్మంలో భూ ఆక్రమణలు పెరిగిపోయాయని అన్నారు. వెలుగుమట్ల లో పేదల ముసుగులో ఉన్న మాఫియా పేదలను ముందు పెట్టి అధికారులను రానివ్వకుండా దౌర్జన్యాలు చేశారని తెలిపారు. వెలుగుమట్ల ఘటనలో విచారణ చేయించి అర్హులైన పేదలకు అక్కడే స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, మరి కొంతమంది పేదలకు వారి ఊర్లలో స్థలం ఉంటే అక్కడ ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. వెలుగుమట్ల వద్ద విద్యుత్ సరఫరా, త్రాగునీటి సరఫరా వంటి మౌళిక వసతుల కల్పన పనులు కూడా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన కాలనీగా వెలుగుమట్ల కాలనీని తీర్చిదిద్దుతామని, రాబోయే డిసెంబర్ 9న సీఎం రేవంత్ చేతుల మీదుగా కాలనీ ప్రారంభిస్తామని అన్నారు. ఫేక్ డాక్యుమెంట్ సృష్టించి భూదాన్ భూములు ఆక్రమణ చేశారని వాటిని స్వాధీనం చేసుకోవాలని కోర్టు, సిసిఎల్ఏ ఇచ్చిన ఆదేశాల మేరకు అక్కడ కూల్చివేతలు చేపట్టామని అన్నారు. పేదలకు ఎక్కడా అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. అభివృద్ధి పనులు చేసే సమయంలో కొంత మంది భూములు కోల్పోవాల్సి వస్తుందని, రైతులకు మెరుగైన పరిహారం అందిస్తామని అన్నారు. అభివృద్ధి పనులు పూర్తి చేస్తే మనకు ఉన్న భూముల విలువ కొన్ని రెట్లు పెరుగుతుందని అన్నారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. దేశానికి రైతు వెన్నెముక అని చెబుతున్నప్పటికీ పిల్లలు ఎవరు భవిష్యత్తులో రైతులు కావాలని ఆకాంక్షించడం లేదని, వ్యవసాయాన్ని లాభసాటి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. యాంత్రీకరణ చేయడం ద్వారా ఆధునిక సాగు పద్ధతుల్లో వ్యవసాయం చేస్తే మంచి లాభాలు వస్తాయని అన్నారు. రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం క్రింద మంచి సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. సామూహికంగా అందరూ రైతులకు ఉపయోగపడే భారీ యంత్రాలను కస్టం సెంటర్ ద్వారా అందుబాటులో పెట్టాలని అన్నారు. అంతకుముందు మంత్రి ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ సాగు యంత్రాలు, ట్రాక్టర్ లు, స్ట్రా బాలేర్, పవర్ ఆపరేటెడ్ స్ప్రేయర్, వ్యవసాయ డ్రోన్లు, రోటోవేటర్లు, బ్రష్ కట్టర్ లు సబ్సిడీతో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లు హన్మంత రావు, మత్కేపల్లి వెంకటేశ్వర రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ధనసరి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, కొనిజర్ల తహసీల్దార్ అరుణ, స్థానిక సర్పంచ్ గాజుల కృష్ణరావు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల ఇండ్ల ప్లాట్ల కొరకు ఖమ్మం ప్రెస క్లబ్‌లో ప్రారంభించిన రిలే నిరాహార దీక్షలు

- ప్రారంభించిన టి యు డబ్ల్యూ జె: ఖమ్మం టి జె ఎఫ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పు రాంబాబు




**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** ఖమ్మం : దశాబ్ద కాలంగా ఇండ్ల స్థలాల సాధన కోసం జరుగుతున్న ఉద్యమంలో నా వంతు కృషి చేస్తూ సోమవారం రిలే నిరాహార దీక్షను ప్రారంభిస్తున్నాను అన్నారు. మన కోరుకున్న ప్రభుత్వం వచ్చింది. హామీ ఇచ్చిన నేతలు మంత్రులయ్యారు. అయినా జర్నలిస్టుల కుటుంబాల సొంతింటి కల నెరవేరడం లేదు. వారిచ్చిన హామీలను అమలుపరచలేకపోతున్నారు. నేడు అద్దె ఇంటి కిరాయి కట్టలేని పరిస్థితుల్లో ఉన్నాము. అందుకే గత్యంతరం లేని పరిస్థితిలో రిలే నిరాహార దీక్షకు సిద్ధపడ్డానన్నారు. ఈ కార్యక్రమం ప్రభుత్వం దృష్టికి వెళ్లి న్యాయం జరిగే వరకూ ఈ నా పోరాటాన్ని కొనసాగిస్తానని,ఇది ఒక్కరి సమస్య కాదని ,మన అందరి వృత్తి గౌరవమని , హక్కుల భవిష్యత్తుకు సంబంధించిన పోరాటనన్నారు. ఎవరో ఒకరు ముందుకు రావాల్సిందే ఇప్పుడు అది నా వంతు అయింది. పోరాటం చేస్తే తప్ప వచ్చే పరిస్థితిలో లేవు. అందుకే అర్హత కలిగి సొసైటీ, సభ్యత్వం తీసుకున్న మీరందరూ ఈ నా పోరాటంలో భాగస్వామ్యం కావాలని మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇండ్ల స్థలాల కోసం భూదాన్ భూమి నిరుపేదల పోరాటమే మనకి స్ఫూర్తిదాయకం కావాలన్నారు. ఇళ్ల స్థలాలు సాధించేవరకు మన ఈ రిలే నిరాహార దీక్ష ఆపకుండా మన సత్తా చాటే సమయం వచ్చిందన్నారు.

## స్పోర్ట్స్ పాఠశాలలో 4 వ తరగతి ప్రవేశాలకై క్రీడా పోటీలు నిర్వహణ

- ఎంఈఓ - చరణ్ సింగ్



**తరంగాలు, మార్చి:16, నర్సంపేట, నియోజకవర్గ ప్రతినిధి**

నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండల పరిధిలోని అశోక్ నగర్ గ్రామంలో గల సైనిక్ పాఠశాల క్రీడా ప్రాంగణంలో స్పోర్ట్స్ పాఠశాల 4వ తరగతి ప్రవేశం కొరకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ చరణ్ సింగ్ తెలిపారు. ఎంఈఓ మాట్లాడుతూ బాల, బాలికల వయస్సు సెప్టెంబర్ 1 నుండి 31 తేదీ 2017 సంవత్సరం లోపు జన్మించిన వారై ఉండాలని, క్రీడా పోటీలకు హాజరయ్యే విద్యార్థులు ఒక గైడ్ సహకారంతో క్రీడా ప్రాంగణం వద్దకు రావాలని తెలిపారు. క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయిలో మార్చి 28 నుండి ఏప్రిల్ 1 వ తేదీ వరకు పోటీలు నిర్వహిస్తారని అలాగే ఏప్రిల్ 27 నుండి మే 1 వరకు రాష్ట్రస్థాయిలో వివిధ క్రీడాంశాలలో పోటీలు నిర్వహిస్తారని అన్నారు. పోటీలలో అత్యధిక ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు హకీంపేట్, ఆదిలాబాద్, కరీంనగర్ లోని పాఠశాలలో 20 మంది బాలురు, 20 మంది బాలికలకు 4 వ తరగతిలో ప్రవేశం కల్పిస్తారు అన్నారు. కావున ఆసక్తిగల విద్యార్థులు మార్చి 17 న ఉదయం 9:00 గంటల వరకు సైనిక్ స్కూల్ క్రీడా ప్రాంగణంలో పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు.

## అక్రమ అరెస్టులకు నిరసనగా సిఐటియూ ర్యాలీ

**ఇల్లందు ప్రతినిధి మార్చి 16, ( తరంగాలు):** ఐసిడిఎస్ వ్యవస్థను బలపర్చాలని,బడ్జెట్లో నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టిన 18 వేల వేతనం చెల్లించాలని, అలాగే వేసవి సెలవులు ఇవ్వాలని తదితర డిమాండ్లతో నేడు ఇందిరాపార్క్ కు బయలుదేరుతున్న అంగన్వాడి టీచర్లను రాష్ట్ర నాయకత్వాన్ని,ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి ని అర్ధరాత్రి అరెస్టు చేసి నిర్బంధించడం హేయమైన చర్య అని, దానికి నిరసనగా ఇల్లందు పురవీధుల్లో సిఐటియూ ప్రదర్శన నిర్వహించి జగదాంబ సెంటర్ నందు మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు ఈసం వెంకటమ్మ, అబ్దుల్ నబీ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ నందు బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియూ ఆధ్వర్యంలో. ప్రతి నియోజకవర్గ ఎమ్మెల్యేలకు, మంత్రులకు ఈ బడ్జెట్ సమావేశాలలో అంగన్వాడీ వ్యవస్థను బలపరిచే విధంగా బడ్జెట్లో కేటాయింపులు పెంచాలని వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా నేడు హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద అంగన్వాడీ లు పెద్ద ఎత్తున సభ నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, స్త్రీ శిశు సంక్షేమ మంత్రి కి వినతి పత్రాలు ఇచ్చుటకు కార్యచరణ తీసుకోగా, నిన్నటి నుండే ఎక్కడికక్కడ పోలీసులు అంగన్వాడీ టీచర్లను అర్ధరాత్రి అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచడం సరికాదని అన్నారు. తాము ప్రజాస్వామ్య పద్ధతులలో సభ నిర్వహణ కొరకు హైదరాబాద్ పోలీస్ పర్మిషన్ తీసుకున్నప్పటికిని అరెస్టు చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. తమ సమస్యలు పరిష్కరించకపోతే గత ప్రభుత్వాలకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. ఈ సభలో జిల్లా నాయకులు ఎస్.కె ఫాతిమా, బత్తుల దేవేంద్ర,చింత రాంబాయి లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్. సుశీల, పి. వెంకటమ్మ, ఈ. రమకుమారి, సరిత, రేణుక,సమత, వెంకటలక్ష్మి, శారద తదితరులు పాల్గొన్నారు.




## ఆరు గ్యారంటీలు అమలు చెయ్యాలి బిజేపి




**ఇల్లందు ప్రతినిధి మార్చి16,( తరంగాలు):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ఇల్లందు తాసిల్దార్ కార్యాలయం ఎదుట బిజెపి నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇల్లందు పట్టణ అధ్యక్షురాలు సుచిత్ర పాసి, జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేశ్వర్ మాట్లాడుతూ, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని ఆగ్రహించారు. ఈ కార్యక్రమంలో యువమోర్చా జిల్లా నాయకులు సేనాపతి, మురళీకృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు శివకుమార్, ఖండేల్ వాల్, రజత్ కోరి, జిల్లా మహిళా మోర్చా నాయకురాలు పెద్ద బోయిన సునీత, లింగంపల్లి గురు ప్రసాద్, సూరజ్, మౌర్య, మోకాళ్ళ శిరీష, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభ్యుల మీద చర్యలు తీసుకోవాలి

- తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి రాము
- తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య డిమాండ్



**వరంగల్ ప్రతినిధి, మార్చి 16,తరంగాలు** : తుంగతుర్తి శాసనసభ్యులు సామెల్‌ాన కొండూరు శాసనసభ్యులు సత్య నారాయణ ల మీద చర్యలు తీసుకోవాలని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుతుంగతుర్తి శాసన సభ్యులు సామెల్ బ్రాహ్మణులు చదివే వేధ మంత్రాల అర్ధం నాకు తెలువదు అని పరుషపదజాలాలు వాడి బ్రాహ్మణులు చదివే వేధ ఆశీర్వచన మంత్రాలు ఇవ్వే ఏమోనని మాట్లాడడం అర్ధరహితం అన్నారు. మీకు అర్ధం కాకుంటే అడగండి మీకు బ్రాహ్మణులు వివరిస్తారు. వీరి మాటలను సమర్ధిస్తు మానకొండూరు శాసనసభ్యులు సత్యనారాయణ యావత్ బ్రాహ్మణకులాన్ని ఒక పార్టీకి అనుసంధించడం సరైన పద్ధతి కాదని వెంటనే ఈ ఇరువురి మీద ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
మంగళవారం, 17 మార్చి, 2026


# మైనార్టీల అభివృద్ధి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తోనే సాధ్యం

• మున్సిపల్ చైర్ పర్సన్ - పెండెం శ్రీలక్ష్మి రామానంద్



**తరంగాలు, మార్చి :16, నర్సంపేట, నియోజకవర్గ ప్రతినిధి**
ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాలతో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని పట్టణంలోని మాదన్నపేట రోడ్డు శివారులో గల ఈద్గా నందు జరుగుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, కౌన్సిలర్లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీ లక్ష్మి రామానంద్ మాట్లాడుతూ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో ఈద్గా మైదానంలో రంజాన్ పండుగ ప్రార్థనల కోసం సుమారు 50 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు మరియు సిసి ప్లాట్ ఫామ్ నిర్మించడం జరిగిందని అన్నారు. సీసీ ప్లాట్ ఫామ్ నిర్మించడం ద్వారా మురికి, గడ్డి వంటి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రార్థనలు ప్రశాంతంగా నిర్వహించుకోవచ్చు అని, చాలా సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. అదేవిధంగా నీటి వసతి, విద్యుత్ దీపాలు, పరిసరాలు సుందరీ కరణ చేస్తామని అన్నారు. ఈద్గా నందు మిగిలి ఉన్న అభివృద్ధి పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీ రామోజు రోజా రాణి, సలావుద్దీన్ ఆయుబ్ ఖాన్, ముత్తినేని వెంకన్న, భూక్య మాత్రు రాథోడ్, ఏపూరి శ్రీనివాస్ రెడ్డి, పున్నం నరసింహారెడ్డి, మస్జిద్ అధ్యక్షులు మసూద్ అలీ బేగ్, నాయకులు దేవోజు సదానందం, లక్కార్స్ రమేష్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# గౌడ కులస్తులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

- 2026-27 సంవత్సరం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో రూ.5000 కోట్లు కేటాయించాలి
- పెన్షన్‌ను రూ. 2000 నుంచి రూ.4000కు పెంచాలి
- ఎక్స్‌గ్రేషియా రూ.10 లక్షలకు పెంచాలి
- ప్రభుత్వం హామీలు నెరవేర్చడంలో నిర్లక్ష్యం చేస్తే.. అసెంబ్లీని ముట్టడిస్తాం
- వరంగల్ జిల్లా కల్లుగీత కార్మిక సంఘ అధ్యక్షుడు తాళ్ల పెల్లి నరసయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేరుగు వీరస్వామి గౌడ్,జిల్లా గౌరవ సలహాదారుడు సట్ల సూరయ్య గౌడ్



**వరంగల్ ప్రతినిధి, మార్చి 16,తరంగాలు** :తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో గౌడ సామాజిక వర్గానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వరంగల్ జిల్లా కల్లుగీత కార్మిక సంఘ అధ్యక్షుడు తాళ్ల పెల్లి నరసయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేరుగు వీరస్వామి గౌడ్,జిల్లా గౌరవ సలహాదారుడు సట్ల సూరయ్య గౌడ్ డిమాండ్ చేశారు.సోమవారం కల్లుగీత కార్మికుల సంఘం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుని గౌడుల జీవన ప్రమాణాలను పెంచాలని కోరుతూ వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కల్లుగీత కార్మిక సంఘ అధ్యక్షుడు తాళ్ల పెల్లి నరసయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేరుగు వీరస్వామి గౌడ్,జిల్లా గౌరవ సలహాదారుడు సట్ల సూరయ్య గౌడ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో రూ.5000 కోట్లు కేటాయించి గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ గీత కార్మికులకు అనేక హామీలు ఇచ్చిందని గుర్తుచేస్తూ, పెన్షన్‌ను రూ. 2000 నుంచి రూ.4000కు పెంచాలని, ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని రూ.10 లక్షలకు పెంచాడం తో పాటు ప్రమాదవశాత్తు చనిపోయిన గీత కార్మికుల కుటుంబాలకు సకాలంలో ఎక్స్ గ్రేషియా అందించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గౌడ కులస్తులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో నిర్లక్ష్యం చేస్తే కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అసెంబ్లీని ముట్టడించాలని కూడా వెనకాడ భూమిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కల్లుగీత కార్మిక సంఘ అధ్యక్షుడు తాళ్ల పెల్లి నరసయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేరుగు వీరస్వామి గౌడ్,జిల్లా గౌరవ సలహాదారుడు సట్ల సూరయ్య గౌడ్,మండల కమిటీ జనగం యాదయ్య గౌడ్, బండి సతీష్ గౌడ్,సట్ల నరసింహులు గౌడ్,బూర సంపత్ గౌడ్, మడ్డి సుధాకర్ గౌడ్,ప్రశాంత్ గౌడ్,లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎమ్మార్వో గా శ్రీనివాసరెడ్డి

**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 16,(తరంగాలు):**జఫర్గడ్ మండల నూతన ఎమ్మార్వో శ్రీనివాసరెడ్డి బాధ్యతలు స్వీకరించారు స్టేషన్ఘన్పూర్ ఆర్డీవో ఆఫీస్లో పని చేస్తూ బ్రతికిపై జఫర్గడ్ ఎమ్మార్వో గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ కు సంబంధించి సమస్యల గూర్చి దళాలను ఆశ్రయించవద్దని నేరుగా తనని సప్రదించాలని కోరారు.



# ప్రజావాణి వినతులను వేగవంతంగా పరిష్కరించాలి





• హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**హనుమకొండ ప్రతినిధి, మార్చి 16,తరంగాలు** :ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వినతులను వేగవంతంగా పరిష్కార చర్యలను చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు ప్రజలు వినతి పత్రాలను అందించి తమ సమస్యలను వివరించారు. ప్రజలు వినతి పత్రాలను అందజేస్తూ సమస్యలను చెప్పగా కలెక్టర్ ఓపికగా విని వాటి పరిష్కారానికి చర్యలు సంబంధిత అధికారులను అప్పటికప్పుడే ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని అభ్యర్థిస్తూ ప్రజలు 170 వినతులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో తప్పనిసరిగా సంబంధిత జిల్లా అధికారులు విధిగా పాల్గొనాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి తదుపరి పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సత్యపాల్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, డిఆర్డివో మేన శ్రీను, జడ్పీ సీఈవో శేషాద్రి, ఇతర అధికారులు పాల్గొన్నారు.


# దివ్యాంగులు,వృద్ధులకు ప్రతి నెల చివరి శనివారం ప్రత్యేక ప్రజావాణి




• నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ అర్సీ, మార్చి 16, తరంగాలు :ఇకపై దివ్యాంగులు, వృద్ధులకు ప్రతి నెల చివరి శనివారం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.ఈనెల 28 నుండి ఈ ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి ప్రజల వద్ద నుండి పీర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ తర్వాత జిల్లా అధికారులతో వివిధ అంశాల పై జిల్లా అధికారులతో సమీక్షించారు. అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ముందుకు వెళ్లాలని , ఈ వారంలో సామూహిక ఇందిరమ్మ గృహప్రవేశాలకు చర్యలు తీసుకోవాలని, ఉపాధి హామీ పథకం కింద ఇంకా మొదలు పెట్టని పనులపై నివేదిక సమర్పించాలని, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లు రెగ్యులర్గా తనిఖీలు నిర్వహించి నివేదిక సమర్పించాలని, పదవ తరగతి పరీక్షలు సవ్యంగా జరిగేలా మండల ప్రత్యేక అధికారులు చూడాలన్నారు. రంజాన్ నేపథ్యంలో ప్రభుత్వం తరపున రంజాన్ తోఫాల పంపిణీ, ఇఫ్తార్ ఏర్పాటుకు సంబందిత శాసనసభ్యుల సమ్మతి తో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ నెల 22, 23 తర్వాత రబీ ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నందున మిల్లుల టాగింగ్ ,గ్రామ పంచాయతీల వారీగా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాలను మరోసారి పరిశీలించి ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలన్నారు.ఇరాన్- ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో డొమెస్టిక్ ఎల్పిజి గ్యాస్ కొరత లేకున్నప్పటికీ ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని ,అయితే రెడ్కో తరపున ప్రత్యామ్నాయ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ప్రస్తుతం డొమెస్టిక్ సిలిండర్లు 21 రోజుల నుంచి 45 రోజుల్లోపు సరఫరా చేయడం జరుగుతున్నదని, బ్లాక్ మార్కెటింగ్ చేయడం, డొమెస్టిక్ సిలిండర్లు వాణిజ్య పరంగా వినియోగించడం నేరమని, హాస్టల్లు, పాఠశాలల్లో ఎల్పిజి గ్యాస్ ఇబ్బంది రాకుండా చూసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. జనవరి, ఫిబ్రవరి మాసాలలో మండల ప్రత్యేక అధికారులు హాస్టళ్ల తనిఖీ సందర్భంగా గుర్తించిన అంశాలన్నింటిని నివేదిక సమర్పించాలన్నారు.ప్రజాపాలన ప్రగతిప్రాణాలిక అమలులో భాగంగా ఈనెల 6 నుండి 15 వరకు పరిశుభ్రత ,ఫైళ్ల పరిష్కారం చేయడం జరిగిందని, ఇందుకు సంబంధించి జిల్లా అధికారులందరూ వివరాలను స్ప్రెడ్ సీట్లో నివేదిక సమర్పించాలన్నారు.ఏప్రిల్ 2 న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ నిర్వహించనున్న దృష్ట్యా ప్రతి అధికారి వారి శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి గ్రామపంచాయతీ వారిగా లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలను ఎంపీడీవోలకు నివేదికలను సమర్పించాలని, ఈ నివేదికలను గ్రామసభలలో చదివి వినిపించాలని ఆదేశించారు.మున్సిపల్ కమిషనర్లు బయో మైనింగుకు చర్యలు తీసుకోవాలని , బయో మైనింగ్ కింద పనులు ప్రారంభించేందుకు ఇది వరకే ఏజెన్సీలను నిర్ణయించడం జరిగిందని, ఏజెన్సీలకు అవసరమైన స్థలం, నీరు, ఇతర సదుపాయాలను ఈ వారంలోగా కల్పించాలన్నారు.నగర అభివృద్ధికి గతంలో ప్రభుత్వం ప్రతి మున్సిపాలిటీ 15 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఇందుకు సంబంధించి పనుల వారిగా టెండర్లు పిలిచి పనులు ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. అన్ని శాఖల అధికారులు ఈ- వేస్ట్ కింద తీసివేసిన ఈ- వేస్ట్ వివరాలను, అలాగే ఫైల్ మేనేజ్మెంట్ కు సంబంధించి క్లోజ్ చేసిన ఫైళ్ల నివేదిక ఇవ్వాలన్నారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, దేవరకొండ, చండూరు ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.కాగా ఈ సోమవారం రెవెన్యూకు 60 ఫిర్యాదులు, జిల్లా అధికారులకు 45 ఫిర్యాదులు వచ్చాయి .

# కలెక్టరేట్ భవనం ఎక్కి యువకుడి ఆత్మహత్యాయత్నం





- హన్మకొండ కలెక్టరేట్ వద్ద యువకుడి హల్‌చల్
- భూమి వివాదంపై ఏళ్లుగా తిరుగుతున్నా న్యాయం జరగలేదని ఆవేదన
- ధర్మసాగర్ ఎమ్మార్వో సదానందం, సీఐ శ్రీధర్ రావుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**హన్మకొండ, 16 మార్చి (తరంగాలు ప్రతినిధి):** హన్మకొండ కలెక్టరేట్ వద్ద ఒక యువకుడు కలకలం రేపాడు. తమ కుటుంబ భూమిని వేరే వారికి అక్రమంగా పట్టా చేశారని ఆరోపిస్తూ కలెక్టరేట్ భవనం ఎక్కి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటనతో అక్కడ ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. విషయం తెలిసిన వెంటనే అధికారులు, పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. పయ్యావుల సాంబరాజు అనే యువకుడు ఈ చర్యకు పాల్పడినట్లు గుర్తించారు. తమ భూమి సమస్యపై ఏళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదని అతడు ఆవేదన వ్యక్తం చేశాడు. సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతో పలుమార్లు అధికారులను సంప్రదించినా ఫలితం లేకపోయిందని ఆరోపించాడు.న్యాయం కోసం పోరాటం చేస్తుంటే తనను బెదిరింపులకు గురిచేస్తున్నారని కూడా యువకుడు ఆరోపించాడు. అధికారుల నిర్లక్ష్యంతోనే తాను ఈ స్థాయికి వెళ్లాల్సి వచ్చిందని తెలిపాడు. ఈ ఘటన అక్కడికి వచ్చిన ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంలో ధర్మసాగర్ ఎమ్మార్వో సదానందం, సీఐ శ్రీధర్ రావు బాధ్యులని యువకుడు ఆరోపించాడు. వారిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశాడు. తన కుటుంబ భూమి విషయంలో న్యాయం చేయాలని అధికారులను కోరాడు. అయితే పరిస్థితి ఉద్రిక్తంగా మారకుండా పోలీసులు వెంటనే చర్యలు చేపట్టారు. భవనం ఎక్కిన యువకుడిని కిందకు దించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

THARANGALU DAILY NEWS
మంగళవారం, 17 మార్చి, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## మహబూబాబాద్‌లో గంజాయి స్వాధీనం ఇద్దరు యువకులు అరెస్ట్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి16:తరంగాలు:**మహబూబాబాద్ పట్టణ పరిధిలో పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో గంజాయి స్వాధీనం చేసుకొని ఇద్దరు యువకులను అరెస్ట్ చేసినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు.మంగళి కాలనీ, పత్తిపాక ప్రాంతంలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా గంజాయి తాగుతున్న తాళ్ల అభిషేక్ (26), వృత్తి మెకానిక్, నివాసం మంగలి కాలనీ, మరియు నాయిని ఈశ్వర్ (21), వృత్తి స్టూడెంట్, నివాసం పత్తిపాకకు చెందిన ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్నారు.నిందితుల వద్ద నుంచి సుమారు రూ.50,000 విలువ చేసే 12 గ్రాముల గంజాయితో పాటు రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం మరియు రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను పాడు చేసుకోవద్దని సూచించారు. అలాగే ప్రజలు ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

## ఇరాన్ పై అమెరికా ఇజ్రాయెల్ యుద్ధం అపాలి



**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 16,(తరంగాలు):** మండల సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించి పెరిగిన గ్యాస్,నిత్యవసర వస్తువు ధరలను తగ్గించాలని సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మండల కార్యవర్గ సభ్యులు వడ్లకొండ సుధాకర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిలుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్యదర్శి జువారి.రమేష్ పాల్గొని మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ నియంతగా వ్యవహరిస్తూ తన ఆధిపత్యాన్ని చలాయించడం కోసం ప్రభుత్వ అధినేతలను ఎత్తుకెళ్లి నిర్బంధించడం, ఇరాన్ పై ఇజ్రాయిల్ తో కలిసి ఏకపక్షంగా దాడులు నిర్వహించి ప్రపంచ సంక్షోభానికి కారణమవుతున్నా భారత ప్రధాని నరేంద్రమోడీ ఆమెరికాను పల్లెత్తు మాట అనకుండా ఎవరి దగ్గర చమురు కొనాలో ఆమెరికా అధ్యక్షుడు అనుమతి తీసుకోవాల్సి రావడం ఆమెరికాకు దాసోహమై దేశ స్వారభౌమత్వాన్ని మంటగలిపారని ఆక్షేపించారు యుద్ధం జరిగిన భారతదేశం వద్ద గ్యాస్, పెట్రోల్ నిలువలు ఉన్నాయని మేకపోతు గంభీరం చూపెట్టి ఇప్పుడు ఒకసారిగా ప్రజలపై భారం రుద్దే విధంగా గ్యాస్ ధరలను పెంచడం హేయమైన చర్య అని గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధర ఒకేసారి రూ.60 పెంచడం, గ్యాస్ సిలిండర్ల తీవ్ర కొరత ఏర్పడడంతో హోటల్స్, హాస్టల్స్ మూసి వేసుకోవాల్సిన పరిస్థితి దాపురించి ప్రజలు చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని దుయ్యబట్టారు ఇది పూర్తిగా ప్రధాని నరేంద్రమోడీ బాధ్యతా రహితమైన విధానాలే కారణమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను తగ్గించాలని బ్లాక్ మార్కెట్ లో గ్యాస్ ను అమ్ముకుంటున్న డీలర్ల పై చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాలు ఎండీ నుర్నీశ,సిపిఐ మండల సహాయకార్యదర్శి పెండ్యాల సమ్మయ్య,రైతు సంఘం మండల అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా, సీపీఐ మండల నాయకులు మంద బుచ్చయ్య,వేల్పుల పెద్దరాములు, కలకోట యాదగిరి, సమ్మయ్య, బుల్లె సాయులు, రాడపాక సత్తయ్య, భిక్షపతి, డి హెచ్ పి యస్ జిల్లా అధ్యక్షులు కలకోట ప్రభాకర్, కనకయ్య,రాములు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్ శ్రీనివాస రెడ్డిని సన్మానించిన సీపీఐ పార్టీ బృందం



**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 16,(తరంగాలు** ):మండలంలో తహశీల్దార్ కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎం ఆర్ ఓ శ్రీనివాస్ రెడ్డిని సన్మానించడం జరిగిందని పార్టీ మండల కార్యదర్శి జువారి రమేశ్ తెలిపారు . మండలంలో ఉన్న భూ సమస్యలను వివరించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయకార్యదర్శి పెండ్యాల సమ్మయ్య,కార్యవర్గ సభ్యులు వడ్లకొండ. సుధాకర్, రైతు సంఘం మండల అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా, సీపీఐ మండల నాయకులు మంద బుచ్చయ్య, వేల్పుల పెద్దరాములు, కలకోట యాదగిరి, సమ్మయ్య,బుల్లె సాయులు,రాడపాక సత్తయ్య,భిక్షపతి,డి హెచ్ పి యస్ జిల్లా అధ్యక్షులు కలకోట ప్రభాకర్, కనకయ్య,రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోపణలు ఎదుర్కొంటున్న జిపిని సందర్శించిన డి ఎల్ పి ఓ






- •గ్రామపంచాయతీ నిధులలో అవకతవకలు జరిగాయంటూ సర్పంచ్ ఆరోపణలు
- •సర్పంచ్ ఆరోపణలపై విచారణ చేస్తాం...డిఎల్పిఓ

**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,మార్చి.16, తరంగాలు:**కేసముద్రం మండలం బిచ్చా నాయక్ తండా గ్రామ పంచాయతీలో సోమవారం డిఎల్పిఓ స్వరూప విచారణ చేపట్టారు. రెండు సంవత్సరాల ప్రత్యేక అధికారుల గ్రామ పంచాయతీ పాలనలో అవకతవకల జరిగాయంటూ సర్పంచ్ రవి నాయక్, ఆ గ్రామ పంచాయితీ కార్యదర్శిని వివరాలు అడిగి తెలుసుకున్నారని సర్పంచ్ వివరించారు. కార్యదర్శి తెలిపిన వివరాలు సర్పంచ్ కి సమసక్యంగా లేకపోవడంతో వారం క్రితం కేసముద్రం మండల ఎంపీడీవో కార్యాలయంలో నిధులు దుర్వినియోగం జరిగాయంటూ సర్పంచ్ కార్యదర్శి పై ఫిర్యాదు చేయడం జరిగిన విషయం తెలిసిందే, ఆ విచారణ నిమిత్తం సోమవారం డి ఎల్ పి ఓ సందర్శన ఉందనే సమాచారంతో గ్రామ పంచాయతీలో ఉండాల్సిన రికార్డులను కార్యదర్శి ఇంటి నుండి తీసుకురావడం పై ఆ గ్రామంలో చర్చ నీ అంశంగా మారింది, అప్పటికప్పుడు కారులో నుండి రికార్డు పుస్తకాలను గ్రామపంచాయతీలో ఉండాల్సిన రికార్డులు తన వెంట తీసుకురావడంపై ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.గ్రామ పంచాయతీ నిధుల విషయంలో అవకతవకలు జరిగాయి అంటూ వారం రోజుల క్రితం గ్రామ సర్పంచ్ వాంకుడోత్ రవి నాయక్ పంచాయతీ కార్యదర్శి ఈసంపల్లి నాగార్జునపై ఎంపీడీవో, డిపిఓ, కలెక్టరేట్లో ఫిర్యాదు చేసిన విషయం విధితమే. సోమవారం రికార్డులను పరిశీలించిన డిఎల్పిఓ ఎంబి రికార్డులు, గ్రామసభల తీర్మానాలు, గ్రామ సభల్లో చేసిన తీర్మానాలకు, సమర్పించిన బిల్లులకు గ్రామ సర్పంచ్ ఆరోపిస్తున్నట్లుగా పొంతన ఉన్నదా లేదా అని విచారణలో తేలుతుందని డి ఎల్ పి ఓ ఆ గ్రామ ప్రజలకు వివరించారు. బిచ్చ నాయక్ తండ గ్రామ ప్రజల ఆరోపణలువిధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న కార్యదర్శి నాగార్జునపై ఆ గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నల్ల నీరు అందించే బావి మోటార్ పై వీధిలైట్లపై గ్రామ నర్సరీ లో చెట్ల పెంపకం పై పలు అంశాలపై గ్రామ ప్రజలు కార్యదర్శి పై బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. విచారణ చేపట్టిన జిల్లా అధికారి డి ఎల్ పి ఓ స్వరూప పై అధికారుల తో విచారణ జరిపించి జిపి నిధులలో చేసిన ఆరోపణలు వాస్త ఆవాస్తవాలు తేలుతుందని వారం రోజుల్లో రికార్డులన్నీ పరిశీలించి పై అధికారులకు నివేదిక సమర్పిస్తున్నట్లు తెలిపారు.

# మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ను కలిసిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ



**హైదరాబాద్, మార్చి 16,తరంగాలు** :బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా డాక్టర్ వన్నాల వెంకటరమణ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మాజీ గవర్నర్ కు వన్నాల వెంకటరమణ పుస్తకాన్ని బహుకరించారు.అనంతరం నూతనంగా రాష్ట్ర అధికార ప్రతినిధి గా ఎన్నికైన వన్నాల వెంకట రమణ కు దత్తాత్రేయ శాలువా కప్పి, సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వరంగల్ జిల్లాలో పార్టీ బలోపేతం , రానున్న ఎన్నికలలో విజయం కోసం కొన్ని సలహాలు సూచనలు



చేశారు.

## వేం నరేందర్ రెడ్డి కలిసిన కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి, మార్చి. 15, తరంగాలు:**కేసముద్రం మున్సిపాలిటీ తొలి చైర్ పర్సన్ గా ఎన్నికైన బానోత్ సునీత వెంకన్నతో పాటుగా కుటుంబ సభ్యులు రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డిని హైదరాబాద్ గచ్చిబౌలిలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా సోమవారం కలిశారు.ఈసందర్భంగా రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్నకు ఈసందర్భంగా వేం నరేందర్ రెడ్డి అభినందనలు తెలిపారు. వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో వచ్చిన ఈ విజయాన్ని పురస్కరించుకుని, నిరంతరం ప్రజాసేవకే అంకితమవ్వాలని---ఎల్లప్పుడూ ప్రజల మద్యే ఉంటూ, వారి కష్టకాలంలో వారికి అండగా నిలుస్తూ, వార్డు అభివృద్ధికి తోడ్పడాలని మున్సిపల్ చైర్ పర్సన్ కు సూచించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 16,(తరంగాలు** ):మండలం లోని హిమ్మత్ నగర్ గ్రామంలో ఇటీవలే త మరణించిన మందపూరి సంపత్ (మేస్త్రి) కుటుంబానికీ హిమ్మత్ నగర్ గ్రామ వాలీ బాల్ యూత్ తరపున. తమ వంతు సహాయంగా వారి కుటుంబానికి 50కేజీలా బియ్యం సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు పిట్టల నాగరాజు,ఉపధ్యక్షులు. చిడిమిల్ల మల్లన్న,యూత్ సభ్యులు మోహన్ కృష్ణ, రామకృష్ణ, శివమణి, నితిన్, నాగరాజు, మహేష్, నవీన్, రాకేష్ పాల్గొన్నారు.అలాగే గ్రామంలో ఆపదలో ఉన్న కుటుంబాలకు తమ వంతు సహాయం అందిస్తామని యూత్ సభ్యులు తెలిపారు.

జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
మంగళవారం, 17 మార్చి, 2026


## తొత్తని శ్రీనాథ్ జ్ఞాపకార్థం ఉపవాస దీక్షలో ఉంటున్న ముస్లిం సోదరులకు పండ్లు పంపిణీచేసినతల్లిదండ్రులు గోపాల్.శివలీల



**కల్వకుర్తి.మార్చ్16. తరంగాలు ప్రతినిధి**

కల్వకుర్తి పట్టణంలోని తొత్తాని గోపాల్ వైఫ్ ఆఫ్ శివలీల దంపతుల కుమారుడు తొత్తని శ్రీనాథ్ జ్ఞాపకార్థం ఈరోజు అనగా 16.03.2026 సోమవారం రోజు ముస్లింల షబ్బే ఖదర్ పండుగ దినమున కల్వకుర్తి పట్టణంలోని మజీద్ లలో ఎంతో పవిత్రంగాఉపవాసాలు దీక్షలు ఉంటున్న ముస్లిం సోదరులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగాతొత్తని గోపాల్ వైఫ్ ఆఫ్ శివలిల మాట్లాడుతూతొత్తని శివ ప్రసాద్.శ్రీనాథ్ ఇద్దరు కొడుకులని చిన్న కొడుకు అయినా శ్రీనాథ్ రోడ్డు ప్రమాదంలో చనిపోవడం జరిగిందని ఆయన జ్ఞాపకార్థం ముస్లింలలో అతిపెద్ద పండుగ రంజాన్ అందులోషబ్బే ఖాదర్ పండగ రోజు ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు కల్వకుర్తి మజీద్ లలో పండ్ల పంపిణీ చేయడం జరిగిందని ఆ అల్లా దయవల్ల తమ కుమారుడు కీర్తిశేషులు తొత్తాని శ్రీనాథ్ ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరారు.

## ప్రయాణికుల దాహం తీర్చడానికి అంబలి కేంద్రం. మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్





**కల్వకుర్తి మార్చ్ 16 తరంగాలు ప్రతినిధి**

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో కల్వకుర్తి ప్రయాణికుల ప్రాంగణం వద్ద అంబలి కేంద్రము మరియు చలివేంద్రము ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఈరోజు కల్వకుర్తి నియోజకవర్గంలోని కల్వకుర్తి మున్సిపల్ పట్టణ కేంద్రము ప్రయాణికుల ప్రాంగణం వద్ద ప్రారంభించారు.ఈసందర్భంగా మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ ఈ వేసవికాలంలో దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులకు వారి దాహార్తిని తీర్చడం కోసం అంబలి కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాపిశెట్టి రాము, గంప వెంకటేష్,గంధం ప్రసాద్, దాచేపల్లి శ్రీనివాసులు, సూర్యప్రకాష్ రావు, భావండ్ల మధు, మనోహర్ రెడ్డి దారమోని గణేష్, పూరి రమేష్ ,సుశీల, ఈశ్వరయ్య ,వెంకటయ్య,వెంకటేష్, పోల నరేష్, శివ, నరసింహ ,శ్రీనివాసులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కల్వకుర్తి మున్సిపల్ కౌన్సిలర్లు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల సంరక్షణ -అంగన్వాడి టీచర్ల బాధ్యత




**వరంగల్ ప్రతినిధి, మార్చి 16,తరంగాలు** :42 డివిజన్ సీఆర్సీ బిల్డింగ్ ఉర్సు నందు ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు సిడిపిఓ విద్య అధ్యక్షతన ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా పోషణ మరియు ఆరోగ్యం పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమ శాఖ అధికారిని రాజమణి హాజరై అంగన్వాడీ టీచర్లు పిల్లల బరువులు ఎత్తులు కరెక్టుగా చూసి వారి పోషణ స్థితి తల్లిదండ్రులకు వివరించి శ్యాము,మ్యాము పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.కార్పొరేటర్ మరుపళ్ళ రవి మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు బిఎల్ఓ డ్యూటీ ఇతర పనులు చేస్తూ అంగన్వాడీ బాధ్యతలను నిర్వహిస్తూ పిల్లలని సంరక్షిస్తున్నారని తెలిపారు. సూపర్వైజర్ బత్తిని రమాదేవి పిల్లల బరువులు ఎత్తులు అంగన్వాడి సెంటర్లో చూసే విధానము కార్పొరేటర్లకి తల్లులకి వివరించారు. అనంతరం అంగన్వాడీ పిల్లలకు యూనిఫాంల పంపిణి మరియు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కార్పొరేటర్లు ముష్కమల్ల అరుణ, పోషల పద్మ,పల్లం పద్మ,సూపర్వైజర్లు బత్తిని రమాదేవి,మాధవి ఛాయా, రమ,పద్మావతి ఏఎన్ఎం విజయ ఎఎల్ఎంసి కమిటీ సభ్యులు తల్లులు, పిల్లలు,అంగన్వాడి టీచర్లు, ఆయాలు తరంగాలు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో వచ్చిన ప్రతీ దరఖాస్తులకు సమాధానం ఇస్తూ వేగంగా సమస్య పరిష్కరించాలి





- గూగుల్ మీట్ ద్వారా భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి తహసిల్దార్ లకి ఆదేశం,
- ప్రతి కార్యాలయంలో పెండింగ్ ఫైల్లు వెంటనే క్లియర్ చేయాలి, కార్యాలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి,
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్,

మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,మార్చి. 16, తరంగాలు:సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో,జిల్లాలోని అన్ని విభాగాల అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లా వ్యాప్తంగా ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి కచ్చితంగా సమాధానం ఇస్తూ తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు,ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెండింగ్ ఫైళ్ళ పరిష్కారం, కార్యాలయాల పరిశుభ్రత తదితర అంశాలను కచ్చితంగా అమలుపరచాలని, పరిష్కరించిన ఫైళ్ళ వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని అన్ని ప్రభుత్వ ప్రధాన కార్యాలయాల అధికారులు, క్షేత్రస్థాయి మండల అధికారులకు సూచించారు,సీనియర్ సిటిజన్స్, భూ సంబంధిత, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, వ్యవసాయం, ఇరిగేషన్, దివ్యాంగుల పెన్షన్, వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలు, తదితర అంశాలపై వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి నివేదిక సమర్పించాలన్నారు,మండల ప్రధాన కార్యాస్థానం నుండి గూగుల్ మీట్ ద్వారా సంబంధిత ఇనుగుర్తి, గార్ల, డోర్నకల్, కేసముద్రం, చిన్న గూడూరు, తహసిల్దార్లతో భూ సమస్య పరిష్కారం చేయుటకు ఆదేశాలు జారీ చేశారు,ఈ సోమవారం దంతాలపల్లి మండలం తూర్పు తండ గ్రామ పంచాయతీ కి చెందిన గుగులోతు నాగమణి తనకు చెందిన భూమిని నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వగా భవన నిర్మాణానికి మంజూరి ఉత్తర్వులు ఇవ్వగా ఇప్పుడు కొత్తగా ఎన్నికైన పాలక వర్గం అట్టి భవన నిర్మాణం మరొక స్థలంలో నిర్మించుచున్నారని, ఇట్టి విషయంలో హైకోర్ట్ వారిని సంప్రదించామని, విచారణ చేసి హైకోర్టు నుండి తీర్పు వెలువడే వరకు అట్టి గ్రామ పంచాయతీ భవనానికి నిధులు మంజూరు చేయకుండా నిలుపుదల చేయమని కోరారు.డోర్నకల్ మండల కేంద్రంలోని యాదవ నగర్ కు చెందిన బొల్లం విజయ తన పేరు మీద మహబూబాబాద్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న తన ఇంటి పట్టా భూమిని గుర్తు తెలియని వ్యక్తులు కబ్జా చేసారని అక్రమంగా కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని పరిశీలించి తమ స్థలాన్ని తమకు ఇప్పించాలని కోరారు.నెల్లికుదురు మండలం శ్రీరాం నగర్ గ్రామం శివారు వెంకటాపూరు కు చెందిన బుర్ర కర్ణాకర్ తాను దివ్యాంగుడినని వికలాంగుల స్కూటి ఇప్పించగలరని కోరారు.కురవి మండల కేంద్రానికి చెందిన నిమ్మల భిక్షం తనకు ఉన్న సర్వే నెంబర్ లో గల భూమి రోడ్డు అని చూపిస్తుందని దానిని సరిచేసి వ్యవసాయ భూమిగా మార్చి పట్టా పాసు పుస్తకము ఇప్పించగలరని కోరారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో వివిధ శాఖలకు సంబంధించి ( 156 ) వచ్చిన దరఖాస్తులకు సంబందిత అధికారులకు పరిష్కారానికి ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని జిల్లాల కార్యాలయ అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



# బడ్జెట్ సమావేశాలలో గిరిజనులకు అన్యాయం జరిగితే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం




- కడ్తాల్మాజీజెడ్పిటిసి లంబాడి హక్కులపోరాట సమితి రాష్ట్రఉపాధ్యక్షులు జర్పుల దశరత్ నాయక్

**కల్వకుర్తి.మార్చి16 తరంగాలు ప్రతినిధి**

కడ్తాల్ మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూగత 2024 చేవెళ్ల ఎన్నికలలో రేవంత్ రెడ్డి ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ హామీని ప్రకటించి రేవంత్ సర్కార్ విఫలమైందని ఏ ఒక్క హామీ అమలు చేయలేదని ఇప్పటికీ రెండున్నర సంవత్సరాలలో గిరిజనులకు ఎలాంటి న్యాయం జరగలేదని బడ్జెట్ కేటాయించలేదని ఇప్పటికైనా అసెంబ్లీ సమావేశంలో ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయింపులో గిరిజనులకు ప్రత్యేకనిధులుకేటాయించాలని వారు కోరారు అదేవిధంగా గిరిజనగ్రామపంచాయతీలను రెవెన్యూగ్రామపంచాయతీలుగాగుర్తించి న్యాయం చేసి తండాల అభివృద్ధి కి పాటుపడాలని కోరారు.గత కెసిఆర్ ప్రభుత్వంలో గిరిజన తండాలనుగ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి ఆరు శాతం ఉన్న రిజర్వేషన్ను 10 శాతానికి పెంచి హైదరాబాద్ బంజారాహిల్స్ లో నడిబొడ్డులో సేవాలాల్ భవనాన్ని నిర్మించి సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా ప్రకటించడం జరిగిందని కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ లో సేవాలాల్ భవనాన్ని నిర్మించి లంబాడీలను ప్రత్యేకంగా గుర్తించడం జరిగిందని అదే మాదిరిగా కెసిఆర్ ప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు గిరిజనులను అందించడం జరిగిందని అదే మాదిరిగా రేవంత్ ప్రభుత్వం గిరిజనులను చిన్నచూపు చూస్తే తగిన బుద్ధి చెప్పవలసి వస్తుందని రాబోవు ఎన్నికల్లో గిరిజనుల సత్తా చూడవలసి వస్తుందని హెచ్చరించారు. కల్వకుర్తి శాసనసభ్యులు అసెంబ్లీ సమావేశంలో గిరిజనుల సమస్యపై మాట్లాడవలసిన అవసరం ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కుల గురువు బుజ్జ్య మహారాజ్. సర్పంచులు సేవ్య నాయక్. రామ్ చందర్ నాయక్. ప్రియా రమేష్.చిట్టి రమేష్ నాయక్. శీను నాయక్ లక్ష్మి. భాష శ్రీధర్ నాయక్ నీలావతి లోకేష్ నాయక్. మాజీ ఎంపీపీ సువాలి పంతు నాయక్. మాజీ సర్పంచులుతులసి రామ్ నాయక్. హరిచంద్ నాయక్. శ్వేత భూనాథ్. మాజీ ఉపసర్పంచ్ శారద పాండు నాయకులు శీను నాయక్ రవి నాయక్ భీమన్ నాయక్ పత్తి నాయక్ బాబు నాయక్ సేవ్య నాయక్ జైపాల్ నాయక్ సోమ్లా నాయక్ గోపాల్ నాయక్ మల్లేష్ నాయక్ టిక్ లాల్ నాయక్ పవన్ నాయక్ మోహన్ నాయక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఉద్యోగ మేళ



**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మార్చి. 16, తరంగాలు:** జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, మహబూబాబాద్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించుటకు ఎన్ఐఐటి సంస్థ ద్వారా ఐ.సి.ఐ.సి.ఐ. బ్యాంక్ నందు సేల్స్, రిలేషన్షిప్ మేనేజ్మెంట్ ఉద్యోగాల భర్తీకి తేది18-03-2026 న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత ఒక ప్రకటనలో తెలిపారు.పురుష అభ్యర్థులు మాత్రమే ఈ ఉద్యోగానికి అర్హులని,అభ్యర్థులు ఏదైనా విభాగంలో డిగ్రీ ఉత్తీర్ణత (ప్రెషర్స్ కూడా దరఖాస్తు చేసుకోవచ్చు, ఉండి 25 సంవత్సరాల లోపు వయస్సు తో కమ్యూనికేషన్, ఇంటర్ పర్సనల్ స్కిల్స్ ఉండాలని, అభ్యర్థులకు సేల్స్, రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్ రంగంలో పని చేయడానికి ఆసక్తి ఉండాలని ఇంజనీరింగ్, డిప్లొమా ఇంజనీర్, సి ఎ, ఎంబీఏ అర్హతలు ఉన్నవారు అర్హులు కారని, విద్యలో గ్యాప్ లేకుండా ఉండాలని అన్నారు.ఎంపిక అయిన అభ్యర్థులకు సుమారు వార్షిక వేతనంగా ?3.2 లక్షలు ( సి టి సి) వరకు ఉంటుందని అన్నారు.ఎటువంటి అప్లికేషన్ ఫీజు లేదని, ఎటువంటి ట్రైనింగ్ ఫీజు లేదని ఎన్ ఐ ఐ టి ద్వారా 15 రోజుల రెసిడెన్షియల్ ట్రైనింగ్ ఉంటుందని, ట్రైనింగ్ పూర్తి చేసిన తరువాత ఐసిఐసిఐ బ్యాంకులో నేరుగా ఉద్యోగ అవకాశం కల్పించబడుతుందని అన్నారు.అర్హతగల అభ్యర్థులు తమ బయోడేటా,విద్యార్హత ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు ప్రతులతో తేది 18-03-2026 న ఉదయం 10.30 గంటలకు మహబూబాబాద్ లో జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం, రూమ్ నెం. 25 , రెండవ అంతస్తు, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, కురవి రోడ్, మహబూబాబాద్ లో గల జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం లో జరుగు జాబ్ మేళాకు హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఉపాధి అధికారి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# మోడీ విదేశాంగ విధాన వైఫల్యం వల్లనే గ్యాస్ ధరలు పెరిగాయి



- ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడులను తక్షణమే నిలిపివేయాలి,
- పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించాలి,గ్యాస్ కొరతను అరికట్టాలి.సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారధి రెడ్డి.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి. 16, తరంగాలు:** దేశవ్యాప్త నిరసన ఆందోళనలో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ దాడులను తక్షణమే నిలిపివేయాలని, పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం మూడు కోట్ల సెంటర్ సిపిఐ జంక్షన్ వద్ద నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారధి మాట్లాడుతూ ఫిబ్రవరి 28న అమెరికా ఇజ్రాయిల్ లు సంయుక్తంగా ఇరాన్ దేశంపై దాడులు నిర్వహించి, ఆదేశ సర్వోన్నత నాయకుడు అయితుల్లా కుమేని కార్యాలయం పై దాడి చేసి ఫలితంగా 40 మంది కుమారునితో సహా హతమయ్యారు. పాఠశాలలపై, జనావాసాలపై దాడులు చేస్తున్నారు, ఫలితంగా పాఠశాలలో చదువుకునే పసిపిల్లలు 165 మంది మరణించడమే కాకుండా వందలాది మంది విద్యార్థిని,విద్యార్థులు క్షతగాత్రులు అయ్యారు, అదేవిధంగా ఇరాన్ దేశంలో నేటి వరకు దాదాపు 19 వేల మంది చనిపోగా,20,000 మందికి పైగా క్షతగాత్రులు అయ్యారు, అంతర్జాతీయ చమురుక్షేత్రాలపై సంపూర్ణ ఆధిపత్యం కోసం,అమెరికా పశ్చిమాసియా లో తాము మాత్రమే శక్తివంతమైన దేశంగా ఉండాలని దుర్బుద్ధితో, అమెరికా,ఇజ్రాయిల్ లు ఇరాన్ పై యుద్ధానికి దిగాయి, గత సంవత్సరమే ఇరాన్ పై ఇజ్రాయిల్ 12 రోజులపాటు చేసిన యుద్ధం అను రియాక్టర్ కేంద్రాలపై అమెరికా బాంబు దాడులు చేసి ఆదేశ అన్వస్త్రాలు తయారు చేసే సామర్థ్యం కోల్పోయిందని ప్రకటించి మళ్లీ యుద్ధం చేయడానికి ట్రంప్ యుద్ధ కాంక్షను తెలియజేస్తున్నది, ఈ యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరిగిపోయాయని, భారత దేశంలో మోడీ ప్రభుత్వ విదేశాంగ విధానం అమెరికాకు దాసోహం గా మారిందని, గతంలో ఎన్నడూ లేనివిధంగా అమెరికా ట్రంప్ కు సాగిలపడ్డారు,నరేంద్ర మోడీ యుద్ధం పట్ల మౌనం విడాలని సిపిఐ డిమాండ్ చేస్తున్నాయి. మన దేశం ఆనాడు ఉన్న పరిస్థితులలో ఏ శిబిరంతో సంబంధం లేకుండా అలీన విధానాన్ని కలిగిన ఉద్యమం స్థాపించిన భారతదేశం,ఇవాళ ట్రంపుకు ఊడిగం చేయడం భారతదేశానికి తీవ్రమైనటువంటి నష్టమని, ప్రతి విషయంలో ట్రంపు దేశ సర్వ బౌమాధికారాన్ని ప్రశ్నిస్తున్న,తూలనాడుతున్నా మోడీ మౌనంగా ఉండడం ఈ దేశ ప్రజలకు చేస్తున్నటువంటి అతిపెద్ద హాని అని అన్నారు, చివరకు ట్రంప్ ఆనాడు పాకిస్తాన్తో చేస్తున్న యుద్ధాన్ని ఆపాలని ప్రగల్భాలు పలుకుతున్న కేంద్ర ప్రభుత్వ మోడీ, అమిత్ షా లు మాట్లాడకపోవడం ఈ దేశ సార్వభౌమాధికారానికి పెద్ద గొడ్డలి పెట్టు లాంటిదని అన్నారు.యుద్ధం ఫలితంగా భారతదేశంలో గ్యాస్ కొరత ఏర్పడుతుందని,ఫలితంగా గ్యాస్ సిలిండర్ కు, 60 రూపాయలు, వాణిజ్య గ్యాస్ సిలిండర్ కు 115 రూపాయలు పెంచారని అది కూడా అందుబాటులో లేకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని లక్షలాదిమంది విద్యార్థులకు రోజు అల్పాహారం ఇవ్వలేని పరిస్థితి ఏర్పడదని హోటల్లు మూసివేసేటువంటి ఫలితంగా భారతదేశం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కోబోతున్నానని అన్నారు, ఈ సమస్యకు పరిష్కారం యుద్ధం ఆపడం తప్ప వేరే మార్గం లేదని అన్నారు.లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వానికి ప్రజాగ్రహం తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బి అజయ్ సారధి రెడ్డి, పట్టణ సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్, చింతకుంట వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి,వెలుగు శ్రావణ్, ఆబోతు అశోక్, నాగెల్లి యాకమ్మ,పద్మ, మంద శంకర్, తండా శ్రీనాథ్, కూరాకుల పాల్, జిల్లంకి ఉమా, బొమ్మరిరమ, ముంజంపల్లి శీను, చల్వాది సరిత, మంచినీళ్ల మంజుల, సిరికొండ సూరయ్య, ఎల్లయ్య, కుమారి, ఎలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం డైరీ ఆవిష్కరించిన వరంగల్ డిఇఓ



**వరంగల్ ప్రతినిధి, మార్చి 16,తరంగాలు** : తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం డైరీ ని వరంగల్ డీఈవో రంగయ్య నాయుడు ఆవిష్కరించారు. తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్షుడు తాటిపాముల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలేపల్లి రవి , జిల్లా గౌరవ అధ్యక్షుడు మంగ రాజన్న , జిల్లా కార్యదర్శులు చిట్టిపోతుల సంపత్, రాజనాల సురేష్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డీఈఓ రంగయ్య నాయుడు తో కలిసి ఫోరం డైరీ ని ఆవిష్కరింప చేయడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ డీఈవో మాట్లాడుతూ సబ్జెక్టు ఫోరం డైరీ తయారు చేయడం వినూత్న ప్రక్రియ అని, ఈ డైరీలో అకాడమిక్ అంశాలు జోడించి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు రోజువారి ఉపాధ్యాయ దినచర్యలో ఉపయోగపడేలా డైరీ ని తీర్చిదిద్దడం అభినందనీయమని తెలిపారు. అకాడమిక్ స్టాండర్డ్స్, సాంఘిక శాస్త్రానికి సంబంధించిన ముఖ్య దినోత్సవాలు, టీచింగ్ డైరీ మొదలైన విషయాలతో కొత్తరకంగా డైరీని ఉపాధ్యాయులకు ఉపయోగపడేలా తీర్చిదిద్దారని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు తాటిపాముల రమేష్ మాట్లాడుతూ సాంఘిక శాస్త్ర డైరీని జిల్లా వ్యాప్తంగా దాదాపు 200 మంది టీచర్లకు పంపిణీ చేయడం జరుగుతుందని , రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 4,000 మంది ఉపాధ్యాయులకు సాంఘిక శాస్త్రం ఫోరం డైరీలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమీకు మానిటరింగ్ అధికారి సృజన్ తేజ, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం జిల్లా ఆర్థిక కార్యదర్శి ఆమంచ రవికుమార్, సాంఘిక శాస్త్ర ఫోరం ఉపాధ్యక్షులు పెరుమాండ్ల సాంబమూర్తిలు, అన్న మహేందర్ పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి





- మండల అధ్యక్షులు కొండేటి అనిత-సత్యం ఆధ్వర్యంలో తహసిల్దార్ విజయ్ సాగర్ కు వినతి పత్రం అందజేత

**వర్ధన్నపేట ప్రతినిధి, మార్చి 16,తరంగాలు** :యువత కు నిరుద్యోగ భృతి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వర్ధన్నపేట తహసిల్దార్ విజయ్ సాగర్ కు బీజేపీ నాయకులు వినతి పత్రం అందజేశారు.వర్ధన్నపేట బీజేపీ మండల అధ్యక్షులు కొండేటి అనిత సత్యం ఆధ్వర్యంలో గత రెండున్నర సంవత్సరాలుగా యువతకు నిరుద్యోగ భృతి కల్పిస్తామని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అర్హులైన యువత కు నిరుద్యోగ భృతి కల్పిస్తూ ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించాలన్నారు.దీనికోసం వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేసి ఖాళీగా ఉన్నా ఉద్యోగాలను భర్తీ చెయ్యాలని,అలాగే వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు కొత్త పెన్షన్లు వెంటనే చెల్లించాలని, స్థానికంగా నిర్లక్ష్యానికి గురైన 100 పడకల హాస్పిటల్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మొన్నటి వరకు మున్సిపాలిటీ ఎన్నికలలో హామీల వర్షం కురిపించి గద్దెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం తాను స్థానికంగా చేస్తానని ఇచ్చిన హామీలను స్థానిక మున్సిపాలిటీలో పేరుకపోయిన ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించాలని. వర్ధన్నపేట తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్, జిల్లా కార్యదర్శి రాయపురపు కుమారస్వామి, నాయకులు నాంపల్లి యాకయ్య, పెద్దురి రాజ్ కుమార్, కుందూరు మహేందర్ రెడ్డి, మండల యువ మోర్చా అధ్యక్షులు పెందోట, అడుప రాజు, రాజు,కృష్ణవేణి, రంజన్ ,సంపత్ దేవేందర్ రావు, ఇల్లంద శక్తి కేంద్రం ఇంచార్జ్ సట్ల అనిల్, చెంగల చిరంజీవి, బండారు ప్రశాంత్ , కొండేటి బాబు, వినోద్,తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో చల్లని నీరు తాగడం మంచిదేనా

- దాహం తీరుస్తుంది కానీ జాగ్రత్తలు అవసరం
- అధికంగా తాగితే జీర్ణక్రియపై ప్రభావం
- సహజంగా చల్లని నీరు మంచిదని నిపుణుల సూచన

డెస్క్, 16 మార్చి (తరంగాలు ప్రతినిధి): వేసవికాలంలో ఎండ తీవ్రంగా ఉండటంతో చాలా మంది దాహం తీర్చుకోవడానికి చల్లని నీటిని తాగడం అలవాటు చేసుకుంటారు. బయట నుంచి ఇంటికి వచ్చిన వెంటనే ఫ్రిజ్‌లో ఉన్న చల్లని నీరు తాగితే తక్షణ ఉపశమనం కలిగినట్టు అనిపిస్తుంది. అయితే అధికంగా చల్లని నీరు తాగడం శరీరానికి పూర్తిగా మంచిది కాదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అత్యంత చల్లని నీరు తాగడం వల్ల జీర్ణక్రియపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ఇది కడుపులో ఉన్న జీర్ణరసాల పనితీరును కొంతమేర తగ్గించవచ్చు. దీంతో అజీర్తి, కడుపు అసౌకర్యం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. అలాగే ఎండలో ఎక్కువసేపు ఉండి వెంటనే చాలా చల్లని నీరు తాగితే గొంతు సమస్యలు లేదా జలుబు వచ్చే అవకాశం ఉంటుంది. శరీరం ఒక్కసారిగా ఉష్ణోగ్రత మార్పుకు గురవడం వల్ల అలాంటి సమస్యలు ఎదురయ్యే అవకాశముందని నిపుణులు సూచిస్తున్నారు. అందుకే వేసవిలో నీరు తాగేటప్పుడు మితంగా తాగడం మంచిదని వైద్యులు చెబుతున్నారు. ఫ్రిజ్‌లో ఉన్న చాలా చల్లని నీటి కంటే సహజంగా చల్లగా ఉన్న నీరు తాగడం ఆరోగ్యానికి మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. దీంతో దాహం తీరడంతో పాటు శరీర ఆరోగ్యం కూడా కాపాడుకోవచ్చు.



# ప్రజావాణికి 136 అర్జీలు






**వరంగల్ ప్రతినిధి,మార్చి 16,తరంగాలు** : జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ప్రజల నుండి వినతిపత్రాలను స్వీకరించారు. ప్రజావాణికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజలు సమర్పించిన వినతిపత్రాలను పరిశీలించిన కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులతో దరఖాస్తుదారుల సమక్షంలోనే చర్చించి సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజావాణిలో అందిన వినతులను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 136 దరఖాస్తులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. అందులో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 60, జీడబ్ల్యుఎంసీకి సంబంధించినవి 15, ఇతర శాఖలకు సంబంధించినవి 61 దరఖాస్తులు ఉన్నట్లు వెల్లడించారు.రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వచ్చిన నేపథ్యంలో వాటిని సంబంధిత తహసీల్దార్లకు ఎండార్స్ చేసి త్వరితగతిన పరిష్కారం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ శాఖలో పెండింగ్ దరఖాస్తులు అధికంగా ఉన్న నేపథ్యంలో సంబంధిత మండలాల తహసీల్దార్లు కార్యక్రమానికి హాజరుకావడంతో కొంత మేరకు సమస్యల పరిష్కారానికి అవకాశం కలిగిందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.అదేవిధంగా వృద్ధుల సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను శిశు సంక్షేమ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, సఖి సెంటర్ కోఆర్డినేటర్ శ్రీలతకు పంపించారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, శాఖల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తూ ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వై.వి. గణేష్, డిఆర్ ఓ విజయలక్ష్మి, ఆర్డీవోలు సుమ, ఉమారాణి, హౌసింగ్ పీడీ శ్రీవాణి, డీడబ్ల్యూవో రాజమణి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

THARANGALU DAILY NEWS
మంగళవారం, 17 మార్చి, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## వెల్లుల్లి ఆరోగ్య రహస్యాలు

- ప్రతిరోజూ ఆహారంలో చేర్చితే లాభాలు
- రోగనిరోధక శక్తిని పెంచే సహజ ఔషధం
- గుండె ఆరోగ్యానికి వెల్లుల్లి మేలు



**డెస్క్, 16 మార్చి (తరంగాలు ప్రతినిధి):** మన వంటగదిలో సులభంగా లభించే వెల్లుల్లి కేవలం రుచికోసం మాత్రమే కాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే సహజ ఔషధంగా కూడా గుర్తింపు పొందింది. శతాబ్దాలుగా ఆయుర్వేదంలో వెల్లుల్లిని అనేక వ్యాధుల నివారణకు ఉపయోగిస్తున్నారు. ఇందులో ఉండే పోషకాలు శరీరానికి అవసరమైన శక్తిని అందించడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. వెల్లుల్లిలో ఉండే సహజ రసాయనాలు శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడతాయి. ప్రతిరోజూ తగిన పరిమాణంలో వెల్లుల్లిని ఆహారంలో చేర్చడం వల్ల గుండె సంబంధిత సమస్యలు తగ్గే అవకాశముందని వైద్య నిపుణులు చెబుతున్నారు. అలాగే రక్తపోటును నియంత్రించడంలో కూడా ఇది కొంతమేరకు సహకరిస్తుంది. జీర్ణక్రియ సమస్యలు ఉన్నవారికి కూడా వెల్లుల్లి మంచి మిత్రం. ఇది కడుపులో జీర్ణరసాల ఉత్పత్తిని పెంచి ఆహారం సులభంగా జీర్ణం కావడానికి దోహదపడుతుంది. గ్యాస్, అజీర్తి వంటి సమస్యలను తగ్గించడంలో కూడా వెల్లుల్లి ఉపయోగకరంగా ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే జలుబు, దగ్గు వంటి సమస్యలు వచ్చినప్పుడు వెల్లుల్లిని తేనెతో కలిపి తీసుకుంటే ఉపశమనం లభించవచ్చు. సహజ యాంటీబయాటిక్ లక్షణాలు కలిగిన వెల్లుల్లి శరీరాన్ని ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షించడంలో సహాయపడుతుంది. అందుకే ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగంగా వెల్లుల్లిని ఆహారంలో చేర్చుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

## పాలిచ్చే తల్లులకు మునగాకు మేలు

- పాల ఉత్పత్తి పెరగడంలో సహాయపడే ఆహారం
- విటమిన్లు, ఖనిజాలతో నిండిన ఆకుకూర
- తల్లి ఆరోగ్యాన్ని కాపాడే సహజ పోషణ



**డెస్క్, 16 మార్చి (తరంగాలు ప్రతినిధి):** ప్రసవం తర్వాత పాలిచ్చే తల్లులు తీసుకునే ఆహారం తల్లి ఆరోగ్యానికే కాకుండా శిశువు ఆరోగ్యంపైనా ప్రభావం చూపుతుంది. ఈ సమయంలో పోషకాహారం తీసుకోవడం ఎంతో అవసరం. అలాంటి ఆహారాల్లో మునగాకు ముఖ్యమైనదిగా భావిస్తారు. మునగాకులో అనేక పోషకాలు ఉండటంతో పాలిచ్చే తల్లులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మునగాకులో కాల్షియం, ఐరన్, విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి తల్లి శరీరానికి బలం అందించడంతో పాటు ప్రసవం తర్వాత వచ్చే బలహీనతను తగ్గించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా పాలిచ్చే తల్లుల్లో పాల ఉత్పత్తి పెరగడంలో మునగాకు ఉపయోగపడుతుందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మునగాకును పప్పుగా లేదా కూరగా వండుకుని తినడం ఆరోగ్యానికి మంచిదిగా భావిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రసవం తర్వాత తల్లులకు మునగాకు వంటలు చేయడం ఒక సంప్రదాయంగా ఉంది. ఇది తల్లి శరీరానికి అవసరమైన పోషకాలను అందించడంలో సహాయపడుతుంది. అందుకే పాలిచ్చే తల్లులు తమ రోజువారీ ఆహారంలో మునగాకును చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. సరైన పరిమాణంలో మునగాకు తీసుకోవడం వల్ల తల్లి ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు శిశువుకు అవసరమైన పోషకాలు పాలు ద్వారా అందే అవకాశం ఉంటుందని వారు చెబుతున్నారు.

## వేసవిలో నిమ్మరసం ఆరోగ్యానికి మేలు

- దాహాన్ని తీరుస్తూ శరీరానికి చల్లదనం
- విటమిన్ సమృద్ధిగా అందించే సహజ పానీయం



**వేసవి అలసటను తగ్గించే ఉత్తమ పద్ధతి**

డెస్క్, 16 మార్చి (తరంగాలు ప్రతినిధి): వేసవికాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా శరీరం త్వరగా అలసటకు గురవుతుంది. ఈ సమయంలో దాహం ఎక్కువగా వేస్తూ శరీరంలో నీటి లోపం ఏర్పడే ప్రమాదం ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో నిమ్మరసం శరీరానికి చల్లదనం ఇచ్చే సహజ పానీయంగా ఉపయోగపడుతుంది. ఇంట్లోనే సులభంగా తయారు చేసుకునే ఈ పానీయం వేసవి కాలంలో ఆరోగ్యాన్ని కాపాడటానికి సహాయపడుతుంది. నిమ్మరసంలో విటమిన్ పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. రోజులో ఒకటి లేదా రెండు సార్లు నిమ్మరసం తాగడం వల్ల శరీరంలో నీటి సమతుల్యతను నిలుపుకోవడానికి సహాయపడుతుంది. దీంతో వేసవిలో వచ్చే అలసట తగ్గే అవకాశం ఉంటుంది. అలాగే నిమ్మరసం జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా ఉపయోగపడుతుంది. భోజనం చేసిన తర్వాత తేలికగా నిమ్మరసం తాగితే కడుపులో జీర్ణక్రియ సక్రమంగా జరిగే అవకాశం ఉంటుంది. శరీరంలో ఉండే మలినాలను బయటకు పంపడంలో కూడా ఇది సహాయపడుతుందని నిపుణులు సూచిస్తున్నారు. వేసవిలో ఎండలోకి వెళ్లే ముందు లేదా బయట నుంచి వచ్చిన తర్వాత నిమ్మరసం తాగడం వల్ల శరీరానికి తక్షణ ఉపశమనం లభిస్తుంది. అందుకే వేసవి కాలంలో నీటితో పాటు నిమ్మరసం వంటి సహజ పానీయాలను తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు కండి






- హన్మకొండ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్
- జిల్లా అడ్మినిస్ట్రేషన్ ట్రెజరరీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహణ
- ఆర్యోగంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని,ఆర్యోగంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని హన్మకొండ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.రెడ్ క్రాస్ సొసైటీ, సుబేదారి: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఖజానా శాఖ కార్యాల ప్రాంగణంలో సోమవారం జిల్లా ఖజానా శాఖ ఆధ్వర్యంలో తలసేమియా బాధితులను కాపాడేందుకు రక్తదానశిభిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిధిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు చాహత్ బాజ్ పాయ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు.అనంతరం కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ ఈ గొప్ప సేవా కార్యక్రమమైన రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన జిల్లా పరిపాలనకు అభినందనలు తెలిపారు. రక్తదానం అనేది మనం మానవత్వానికి అందించగల అత్యున్నత సేవలలో ఒకటి. ఒక యూనిట్ రక్తం అనేక అమూల్యమైన ప్రాణాలను కాపాడగలదు.ప్రత్యేకంగా వేసవి కాలంలో రక్త బ్యాంకుల్లో రక్తం కొరత ఎక్కువగా ఉంటుంది. అదే సమయంలో అనేక మంది రోగులు నిరంతరం రక్తంపై ఆధారపడి జీవిస్తున్నారు. ముఖ్యంగా థలసీమియా మరియు సికిల్ సెల్ వ్యాధులతో బాధపడుతున్న రోగులు ఆరోగ్యంగా జీవించడానికి తరచూ రక్త మార్పిడి అవసరం అవుతుంది. వారికి రక్తం అనేది కేవలం అవసరం మాత్రమే కాదు,అది నిజంగా వారి ప్రాణాధారం.ఈ సందర్భంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తదాన శిబిరాలు నిర్వహించడం, ప్రజల్లో అవగాహన కల్పించడం మరియు అవసరమైన వారికి సమయానికి రక్తం అందేలా చూడడంలో ఎంతో ముఖ్యమైన మరియు ప్రశంసనీయమైన పాత్ర పోషిస్తోంది. రెడ్ క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవ నిజంగా మానవతా సేవగా నిలుస్తోంది.అందువల్ల యువత, సేవా సంస్థలు మరియు ఎన్‌జీవోలు ముఖ్యంగా వేసవి కాలంలో నియమితంగా రక్తదాన శిబిరాలు నిర్వహించేందుకు ముందుకు రావాలని నేను హృదయపూర్వకంగా కోరుతున్నాను. సమాజంలో మంచి మార్పు తీసుకురాగల శక్తి, ఉత్సాహం మరియు దయ యువతలో ఉన్నాయి.రక్తదానం పూర్తిగా సురక్షితమైనది, సులభమైనది. మనం ఎవరో ఒకరి ప్రాణాన్ని కాపాడుతున్నామనే ఆనందం అపారమైన తృప్తిని ఇస్తుంది. కాబట్టి మనమంతా కలిసి రక్తదానంపై అవగాహన పెంచుతూ, ఎక్కువ మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసేలా ప్రోత్సహిద్దాం.ఈ రక్తదాన శిబిరం లోహనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, బిళ్ళ రమణారెడ్డి, జిల్లా ఖజానా శాఖ అధికారి : అకవారం శ్రీనివాస్ కుమార్, టి. ఎన్. జి. ఓ. ప్రెసిడెంట్ ఆకుల రాజేందర్, టి. జి. ఓ. రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్ మోహన్ రావు, ఉద్యోగ సంఘ నేతలు బైరి సోమయ్య, డా. ప్రవీణ్, రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, కోలా రాజేష్ కుమార్, మాధవ రెడ్డి, లక్ష్మి ప్రసాద్, విజయలక్ష్మి, కిరణ్, శ్యామ్ సుందర్, ఫణికల రాజేష్, యం.ఆర్.ఓలు బావు సింగ్, జగన్ మోహన్ రెడ్డి, ఖజానా శాఖ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, అన్వర్, చంద్ర శేఖర్, దయాకర్, ప్రసాద్, ఉదయ్ భాస్కర్ మరియు ఉద్యోగ సంఘాలు పెద్దఎత్తున పాల్గొని రక్తదానం శిబిరం దిగ్విజయం చేశారు.

# నల్గొండ జిల్లాలో రాజకీయ సెగ






- కాంగ్రెస్, బీజేపీ శ్రేణుల మధ్య రణరంగం
- చండూరులో ఇనుప రాడ్లు, కర్రలతో దాడులు
- పలువురు బీజేపీ కార్యకర్తలకు తీవ్ర గాయాలు
- కాంగ్రెస్ నుంచి ప్రాణహాని ఉందని పోలీసులకు ఫిర్యాదు

నల్గొండ, మార్చి 16 (తరంగాలు ప్రతినిధి): నల్గొండ జిల్లా చండూరులో రాజకీయ ఉద్రిక్తతలు ఒక్కసారిగా పతాక స్థాయికి చేరుకున్నాయి. కాంగ్రెస్ మరియు భారతీయ జనతా పార్టీ కార్యకర్తల మధ్య తలెత్తిన చిన్నపాటి వివాదం కాస్తా పెను ఘర్షణకు దారితీసింది. ఇరు వర్గాలకు చెందిన శ్రేణులు వీధుల్లోకి వచ్చి పరస్పరం దాడులకు దిగడంతో స్థానికంగా భీతావహ పరిస్థితి నెలకొంది. ఎన్నికల వాతావరణం వేడెక్కుతున్న తరుణంలో జరిగిన ఈ హింసాత్మక ఘటన జిల్లా రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపింది ఈ ఘర్షణలో ఇరు పార్టీల కార్యకర్తలు ఇనుప రాడ్లు, కర్రలతో విచక్షణారహితంగా ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈ దాడుల్లో పలువురు బీజేపీ కార్యకర్తలు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని వెంటనే చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం అందడంతో ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగ ప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు.కాంగ్రెస్ కార్యకర్తలు కావాలనే పథకం ప్రకారం తమపై దాడులకు తెగబడ్డారని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. తమ పార్టీ ఎదుగుదలను ఓర్వలేకనే ఇటువంటి హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారని వారు మండిపడుతున్నారు. ముఖ్యంగా బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి ఈ ఘటనపై తీవ్రంగా స్పందిస్తూ, తనకు మరియు తన అనుచరులకు కాంగ్రెస్ కార్యకర్తల నుండి ప్రాణహాని ఉందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమకు తగిన రక్షణ కల్పించాలని మరియు దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మరోవైపు, ఈ ఘర్షణకు సంబంధించి ఇరు వర్గాలు పరస్పర ఆరోపణలు చేసుకుంటున్నాయి. పోలీసులు ఇప్పటికే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తూ గొడవకు కారణమైన వారిని గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చండూరులో భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. రాజకీయ విభేదాలు భౌతిక దాడుల వరకు వెళ్లడం పట్ల సామాన్య ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం చండూరులో పరిస్థితి ప్రశాంతంగా ఉన్నప్పటికీ, అంతర్గతంగా మాత్రం ఉద్రిక్తత కొనసాగుతోంది. గాయపడిన కార్యకర్తలను పరామర్శించేందుకు రెండు పార్టీల ముఖ్య నేతలు ఆసుపత్రికి చేరుకుంటున్నారు. రాజకీయ ప్రచారం జోరుగా సాగుతున్న సమయంలో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు. ఈ ఉదంతం జిల్లా రాజకీయాల్లో ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## కిస్మిస్ ఆరోగ్య ప్రయోజనాలు

- రోజూ తింటే శరీరానికి శక్తి
- జీర్ణక్రియకు సహాయపడే సహజ ఆహారం
- రక్తహీనతను తగ్గించడంలో సహాయం



**డెస్క్, 16 మార్చి (తరంగాలు ప్రతినిధి):** కిస్మిస్ అనేది ద్రాక్ష పండ్లను ఎండబెట్టి తయారు చేసే సహజ ఆహారం. చిన్న పరిమాణంలో ఉన్నప్పటికీ ఇందులో అనేక పోషకాలు ఉంటాయి. శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు అందించడంలో కిస్మిస్ కీలక పాత్ర పోషిస్తుంది. రోజూ తగిన పరిమాణంలో కిస్మిస్ తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి పలు ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. కిస్మిస్‌లో సహజంగా శక్తినిచ్చే పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. అలసటగా అనిపించినప్పుడు కొద్దిగా కిస్మిస్ తింటే శరీరానికి వెంటనే శక్తి అందుతుంది. ఇందులో ఉండే ఐరన్ పదార్థం రక్తహీనత సమస్యను తగ్గించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలకు కిస్మిస్ ఉపయోగకరమైన ఆహారంగా భావిస్తారు. జీర్ణక్రియ సరిగా లేకపోవడం, మలబద్ధకం వంటి సమస్యలు ఉన్నవారికి కూడా కిస్మిస్ మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. రాత్రి సమయంలో కొద్దిగా కిస్మిస్‌ను నీటిలో నానబెట్టి ఉదయం తింటే జీర్ణక్రియ మెరుగుపడే అవకాశం ఉంటుంది. అలాగే కడుపు సమస్యలు తగ్గించడంలో కూడా ఇది సహాయపడుతుంది. అలాగే కిస్మిస్‌లో ఉండే సహజ యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని అనేక వ్యాధుల నుంచి రక్షించడంలో సహాయపడతాయి. ఎముకల బలాన్ని పెంచడంలో, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా కిస్మిస్ పాత్ర ఉందని నిపుణులు చెబుతున్నారు. అందుకే రోజువారీ ఆహారంలో తగిన పరిమాణంలో కిస్మిస్ చేర్చుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.